Registered No. M 1115

పత్రిక ౧-కి ౪ పైసలు

ఆంధ్రపత్రిక

309295

ప్రతిదినము ప్రకటింపబడును

VOL. 5. | చెన్నపట్టణము 1918 సం॥ మే నెల 6 వ లేది సోమవారము | No. 30

సంపుటము ౫ | కాళయుక్తి నామ సంవత్సర చైత్ర మాస బహుళ దశమి ౧౦. | సంచిక ౩౦

గానభాస్కరము

ఒక సంగీత గ్రంథము

వెల రూ. 7-0-0. తపాల ఖర్చు ప్రత్యేకము.

ఇందు సంగీతసంబంధమైన పూర్వగ్రంథముల రహస్యములను క్రోడీకరించి వ్రాయబడియున్నది. ఇదివరకు బయలు వెడలని త్యాగరాజయ్య, వీణకుప్పయ్య, పట్నము సుబ్రహ్మణ్య అయ్యర్, సదాశివరావు, శామాశాస్త్రిలు, సుబ్బరామశాస్త్రిలు ముత్తుస్వామి దీక్షితులు, బాలస్వామి దీక్షితులు, పొన్నయ్య, చిన్నస్వామి దీక్షితులు, రామస్వామి దీక్షితులు, వీరభద్రయ్య, కృష్ణస్వామయ్య, కుమారయెట్టప్ప మహారాజు, శేషఅయ్యంగార్, పల్లవి గోపాలయ్య, రామస్వామయ్య, మాతృభూతయ్య, కుప్పుస్వామయ్య, క్షేత్రజ్ఞులు మొదలగు కీర్తివంతులు చేసిన 125 కీర్తనములు స్వరతాళములతో యున్నవి. పల్లవి, రాగములు, భానశాస్త్రము మొదలు గాగల విషయము లిందుగలవు. సంగీత సంబంధమైన సకలశాస్త్రములను చదువుట దుర్లభము. ఈ గ్రంథమును జదివినయెడ సంగీత విషయములోని అన్నిరహస్యములను తెలియవచ్చును. కొద్దిప్రతులే ముద్రించినాము గనుక త్వరపడుడీ

911 ఎమ్. ఆది అందు కంపెని, మదరాసు.

సర్వవృశ్చిక విషసంజీవిని.

(రిజిస్టరు ట్రేడు మార్కు) 588

దుఃఖముతో వచ్చువారు సంతోషముతో పోవుదురు. గుణము లేదని రుజువుచేయువారలకు రూ 100 ఇనాం.



ఇది ప్రతి కుటుంబములం దుండ వలసిన ముఖ్యౌషధము. అంగ్ల, యూనాని, దేశీయవైద్యులచే పరీక్షింపబడియున్నది. ఎన్నిదినము లుంచినను గుణము తగ్గదు. తేలునకు మాత్రమే కాక యింకను, పాము, జెర్రి మొదలగు విషజంతువుల కాటులకు నుపయోగించును. వెలపాకెట్ 1-కి 0-8-0 పోస్టేజి 0-3-0. 1 డజను పాకెట్లు వెల రూ 5-0-0. పోస్టేజి వేఱు. ఒకేసారి 2 ప్యాకెట్లు తెప్పించుకొను వారికి పోస్టేజి ఇనాం. వర్తకులకు 100 కి 25 రూపాయలు కమీషను నియ్యబడును.

చిరునామా:— ధనలక్ష్మి కంపెని, [illegible] వేంకటాచలశాస్త్రి వీధి, సౌకారుపేట పోస్టు, మదరాసు.

కాళయుక్తి సంవత్సరాది సంచిక

తయారగుచున్నది

పింగళ సంవత్సరమున జరిగిన యిరోపా ఘోరసంగ్రామ చరిత్రమును, ఆధ్యాత్మిక, నైతిక, సాంఘిక, రాజకీయ, వ్యావహారిక విశేష విషయమ్ముల విజ్ఞానదాయకమ్ము లగు వ్యాసరాజమ్ములును, దర్శనీయమ్ము లగు మహాజనుల పటములును ఇతరములైన, చిత్రపటములును గలిగి మంచికాకితములపై చక్కగ ముద్రింపబడుచున్నది.

కాగితముల కఱవునం జేసి కావలసినన్ని ప్రతులు మాత్రమే సిద్ధముచేయించు చుండుటవలన వలయువారు వెంటనే వ్రాసికొను టుచితము,

	వెల రు	2—0—0
ఆంధ్రదినపత్రిక సంవత్సర చందాదారులకు	,, ,,	0—8—0
,, అర్ధసంవత్సర ,,	,, ,,	0—12—0
ఆంధ్రవారపత్రిక సంవత్సర, లేక దినపత్రిక 3 మాసముల చందాదారులకు	,, ,,	1—0—0

ఆంధ్రపత్రికా కార్యాలయము, పోస్టుబాక్సు నెం 212 రు, మదరాసు.

అమృతాంజనము అన్ని నొప్పులకు సిద్ధౌషధము

తామరతైలము	గజికితైలము	మోహినితైలము
డబ్బీ 1-కి 0-6-0	డబ్బీ 1-కి 0-4-0	సీసా 1-కి 0-12-0

అమృతాంజనము డిపో 6, తంబుశెట్టి వీధి మద్రాసు.

AWARDED
GOLD MEDAL 490
IN THE
BARODA EXHIBITION
For its Sweet Lasting & Delightful Smell
TO
THE WORLD-RENOWNED
OTTO PARASTAN (REGD.)
Therefore, please just try and enjoy.

Prices:- ½ oz 2-0-0 | 1 dram. 0-12-0 | ½ dram. 0-8-0 | Card. 0-1-0

Sample Free on sending 3 annas postage Stamps.

—:o:—

ALSO, PLEASE TRY OUR
PARASTAN HAIR OIL (REGD.)
Free from mineral oils. Best for the Hair.
Prize Re. 1, and Postage Extra.
Sample Free on sending 1 anna postage Stamp.

The Parastan Perfumery Co.
No. 1, PYDHONIE, BOMBAY 3.

బాధాపీడితులకు వరము: ఐవొడిన్ సహితమైన డా॥ పి. డి.

సావంతుని వనౌషధి సారసపరిల్లా

అపరిశుద్ధపు రక్తమువలన జనించు వ్యాధులకు శిరోమణివంటి మందు. పుండ్లను, పొక్కులను, గంధమాలలను, తామరలను, ప్రాతకొత్తవలన అన్నివిధములనబడు గజ్జిసు చర్మరోగములను పోగొట్టును.

మిక్కిలి శక్తివంతమైన రక్తశుద్ధికారిణి (రిజి)

వనౌషధిసారసపరిల్లా గుణ మిచ్చుట నిస్సంశయము, సహజమైనను పుట్టువచ్చినను అన్నివిధములైన దోషములను పోగొట్టును. శరీరమునందలి పాదరసదోషములను, మలబద్ధకమును వాతసంబంధమగు నొప్పులను పోగొట్టి రక్తమును శుద్ధపరచును. శరీరారోగ్యమును గలుగజేయును. 16 రోజులవర కుండుటకు 4 ఔన్సుల బుడ్డిలో అమ్మబడును.

ప్రొప్రైటరు:— పి. డి. సావంత్. 144. ఫనసవాడి, నెం 2 బొంబాయి.

Proprietor P. D. SAVANT. Fanaswadi. No. 144, No. 2. BOMBAY.

సెగరోగములకు అమూల్యమైనమందు.

గొనొజోన్

మూత్రద్వారములనుండు ప్రసరించు రొట్టె కటిరవ్యాధి యైనను ఒకవారములోపల మంట, నొప్పి, ప్రవహము మొదలగు వానిని మిగుల నమ్మకముగా ఇది కుదుర్చును. అనేకమైన శ్రేష్ఠమైనటువంటిన్ని హానిచేయనటువంటి మందులచే తయారుచేయబడినది. ఇదితక్షణమే గుణమునిచ్చును వ్యాధికి సంబంధించిన పురుగులను అడుగంటు నాశనము చేసి రాను రాను వ్యాధిని పూర్తిగా పోగొట్టును. మరియు వ్యాధిని సకల వ్యాపింపనియక చేసి దేహమునకు బలమును ముఖమునకు కాంతిని నిచ్చును. ఒకసారి వాడి చూచిన దాని గుణము మీకే తెలియును. విశేషము వ్రాయనవసరము లేదు.

బుడ్డి 1-కి పోస్టేజి సహా రు. 2-12-0.

1157 ఆర్డరు యిచ్చునప్పుడు బాబులు [illegible] విశదముగ వ్రాయవలయును.

A. H. Solomon & Co., (Dept- A
P. O. Mount Road, Chintadripet

వృత్తాంతములు

రైలుక్రిందపడి మరణించుట:— తూర్పు బంగాళము రైలువేలో పాటిపుర్యాకరు రైలుస్టేషనునకు సమీపములో నొకడు రైలుకట్టమీద కూర్చుండి యుండగ వచ్చుచుండిన రైలు ఇంజిను నడుపువాడు బిగులు ఊదెనుగాని వాడు లేవనందున రైలువానిమీద నుండి పోయినది.

గృహకలహములు:— గతగురువారమునాడు తిరునల్వేలిలో నొక ధనికుడను నాయుడుబాలుడు రైలుక్రిందపడి మరణించెను. గృహకలహమువలన విరక్తి కలిగిన అస్వాస్థ్యము తన్నిట్లు ప్రేరేపించినట్లొక జాబువ్రాసి మరణమునకు పూర్వము వాడు పోలీసువారికి పంపెను.

బళ్ళారిజిల్లా కమలాపురము గ్రామమునందు ఆర్యమిత్ర మండలి సభయను పేరిట నొకసభ నెలకొల్పబడినది. దానికి అనంతశేన రెడ్డిగారు అధ్యక్షులు; పి. బండేప్పగారు ఉపాధ్యక్షులు; ఎం. బసవయ్యగారు కార్యదర్శులు. సభవారు రాత్రి పాఠశాలను, పఠనమందిరమును నెలకొల్పిరి. పాఠశాలయందు పలకలను పుస్తకములను ఉచితముగ నిచ్చెదరు. పాఠశాలయందు జీతమిచ్చుటలో నక్కరలేదు.

బంగారపు ఇసుక దొంగతనము:— మైసూరుగని గేటు కాపలావానిగనుండిన అబ్బాయి నాయుడనువాడు, బంగారపు ఇసుక దొంగిలించినట్లు మైసూరుస్పెషలు మేజస్ట్రేటు గారియొద్ద చేయబడిన కేసు విచారణ ముగిసినది. నేరస్థునికి 200 రూపాయలు అపరాధము చెల్లించునటుగాని లేక 6-మాసములు కఠినశిక్ష పొందునట్లుగాని శిక్ష విధింపబడినది.

జస్రాసు పోవుట:— కలకత్తాలో గత బుధవారమునాడొక మహమ్మదీయుడొక ట్రాము బండిలో బోవుచుండెను. వాని ప్రక్కనే బెంచిమీద నొక హిందువుడు కూర్చుండెను. మహమ్మదీయుడా హిందువుని చొక్కాయ జేబులను వెదకి వాని యందుండిన ద్రవ్యమును చేజిక్కించుకొని పారిపోయెను. పోలీసువారు వానిని పట్టుకొని కేసుచేసిరి. నేను జస్రాసు పోవుదునని నేరస్థుడు మేజిస్ట్రేటుగారితో జెప్పినమీదట మేజస్ట్రేటుగారు వానిని విడుదల చేసిరి.

తొట్టెలోపడి మరణించుట:— ధనికులగు నిరువురు భార్యాభర్తలు తమబిడ్డలతోగూడ కలకత్తాచుట్టుపట్లనుండిన పల్లెటిగ్రామములలో నొకదానియందు గాపురముండిరి. ఒకదినమున వారిబిడ్డలలో నొకబిడ్డ చెరువులోపడి మరణించెను. ఇకమీద ఇటువంటి ప్రమాదములు కలుగకుండుటకు భార్యాభర్తలు తమకాపురమును కలకత్తాకుమార్చి రామకృష్ణబోసువీధిలో నొకగృహమునందు నివసించుచుండిరి. గతమంగళవారమునాడు 2 సంవత్సరముల బిడ్డ నీటితొట్టెయొద్ద యాడుకొనుచు ప్రమాదమున ఆతొట్టెలోపడి మృతిచెందెను.

ప్రథమ ఆంధ్రరాష్ట్రీయ మహాసభ

ఆఱవ ఆంధ్రమహాజనసభ

బులెటిన్ నెం. 2.

కడపనుండి ఆంధ్రరాష్ట్రీయ ఆంధ్రమహాసభల కార్యదర్శు లిట్లు తెలియజేయుచున్నారు:— ఈ రెండుసభలును ఈ నెలాఖరున జరుగునను విషయము ముందే దెలిపియున్నారము. సభలను జయప్రదముగా జరపుటకు మునుముందు గావలసిన ఏర్పాటులను ఆహ్వానసంఘమువారు చేయుచున్నారు. రెండు సభలకు నగ్రాసనాధిపత్యమునకు గొందరి పేర్లు వార్తాపత్రికలలో సూచింపబడినవి. అయినను ఆహ్వానసంఘముల వారు నింకను నిర్ణయించలేదు. ఆంధ్రరాష్ట్రీయమహాసభకు ననుబంధములైన జిల్లా రాష్ట్రీయసభలవారును, ఆంధ్రమహాజనసభకు ఈ సంఘముల వారును అగ్రాసనాధిపతుల నిర్ణయమున తమ యభీష్టములను తెలిపియుండలేదు. వెంటనే తంత్రీవార్తమూలమున దెలుప బ్రార్థితులు.

సభలు సమావేశమగుటకు గొప్పపందిలి వేయుటకు కావలసిన ఏర్పాటులు జరుగుచున్నవి. సభలకు దయచేయు ప్రతినిధుల సంఖ్య ముందుగ దెలిసిననేగాని వారిభోజనాదివసతుల కేర్పాటు చేయుటకు కష్టముగానుండును. కావున యావత్తుసంఘముల (ప్రతినిధుల నెన్నుకొనుట కధికారము గల) వారును ప్రతినిధుల నెన్నుకొని వారినామములను వెంటనే ఆహ్వానసంఘకార్యదర్శులకు దెలుపుదురని ప్రార్థించుచున్నాము.

గ్రంథ స్వీకారము

రామలీలా తరంగిణి:— కృష్ణలీలా తరంగిణి గ్రంథకర్తలగు నెట్టిలక్ష్మీ నరసింహముగారిచే (విశాఖపట్టణము) ఇది ప్రత్యేకముగా ఈసంవత్సరపు శ్రీరామనవమి కొఱకు రచింపబడినది. ఇందన్ని పద్యములును శార్దూలమత్తేభవృత్తములు. శైలి సులభము, భక్తిరసపూరితము. ఇందు శ్రీరామాయణ కథ క్లుప్తముగా పద్యరూపమున వ్రాయబడినది.

భీష్మచరిత్రము:— బుక్కపట్టణము రామానుజయ్యగారిచే ప్రచురింపబడుచున్న ఆంధ్ర సాహితీ గ్రంథమాలయందు చతుర్థగ్రంథమగు భీష్మచరిత్ర (ద్వితీయభాగము) ఇటీవల ప్రకటింపబడినది. ఇది సులభశైలిని పాఠశాలల చిన్నతరగతి బాలురకుపయోగించునట్లు వ్రాయబడినది. భారతమునందలి పద్యము లందు సమయోచితముగ వ్రాయబడి వానిభావములును జెప్పబడినవి. ఇందు పరశురామునితో భీష్ముడు యుద్ధము సల్పుట మున్నగు గాథలు వ్రాయబడినవి. వెల 0-2-6 బుక్కపట్టణము రామానుజయ్యగారు 6 తంబుసెట్టివీధి చెన్నపురి అను చిరునామకు వ్రాసిన పుస్తకములను బడయవచ్చును.

కనకతార:— ఇది యైదంకముల చిన్న నాటకము హిందూస్థానీలోని లాంగోహరు నాటకకథ తెలుగునందు కనకతారయను నామమున వ్రాయబడినది. గ్రంథకర్త ద్రోణంరాజు సీతారామరావు గారు. వెల 12 అణాలు. కథాచమత్కృతి ప్రశంసనీయము. సాయంకాలప్రదర్శనముల కనుకూలముగా నుండునట్లు సులభశైలిని చక్కనిపద్యములతోను, నీచపాత్రముల గ్రామ్యవాక్యములతోను రమ్యముగనున్నది. రంగమున హాస్యలను ప్రదర్శించుట యొకవిశేషము. చారుమతీ కనకతారల పాత్రలయౌచిత్యము ప్రశంసార్హముగ నున్నది. కానిదుష్టబుద్ధి పాత్రయందొక్కొకచో వ్యాఘాతమును చూపబడినది. ఈరూపకము ప్రదర్శనార్హమై విచిత్రరంగశోభితమై సుద్రసభాషితమై యున్నది. వలయువారు మాడేటి సన్యాసయ్యగారు రాజమహేంద్రవరము అను చిరునామకు పుస్తకముకొఱకు వ్రాయవచ్చును.

సంతోషముగ వెన్నెలలో పురవీధులగుండ దిరుగుట:— కలకత్తాలో గత నెలలో నొకనాటి రాత్రి తనకు పరిచయస్థులగు నిరువురు స్త్రీలను వెన్నెలలో పురవీధులగుండ సంతోషముగ ద్రిప్పుటకు ఒక మోటారుబండిని నడపువాడా నాటి రాత్రి 9 గంటలకు తన యజమానునికి తెలియకుండ బండిని నడపుకుబోయి స్త్రీల నిరువురిని అందుగూర్చుండబెట్టుకొని వీధులగుండ దిరిగి తెల్లవారుజాము 3 గంటలకు స్త్రీల నిరువురిని వారిఇంట విడచెను. వాడుపోవుటకు సిద్ధముగ నుండినపుడు ఒక స్త్రీ వానితో చీలిజగడము కలుగజేసకొనినందున వాడు నైనుసీసాలను వారిమీద విసరెను. ఆమెరోదనములను విని బీటుకనిస్టేబులచటికి పరుగెత్తుకు బోయిరి. వారిమీద కూడ వాడు 4,5 సీసాలను వేసి తొందరతో బండిని నడిపించుకు బోవుచుండగ మగుపులో బండిని త్రిప్పలేకపోవుటచే బండి ఎదురు గోడకు గుద్ది 18 వేల రూ॥లు విలువగల మోటారు ముక్కముక్కలయ్యెను. పోలీసువారు వానిని పట్టుకొని కేసుచేసిరి. వాని యజమానుడుకూడ వానిమీద కేసు చేసెను. కేసులు విచారణ జరుగును.

కుష్ఠురోగమున కమూల్యమగు మందు.

ఇది మిగుల హాశ్చర్యకరమగు మందు. పదిపదునైదు రోజులు రాయుటవలన తెల్లనిమచ్చలు, అట్లుకాక చర్మముపై మరియేవిధమైన రంగులను నిర్మూలముచేయును. ముఖ్యముగా నీ రోగమునకు జాగ్రతదీసికొను (ఖాతరగు) మందిదియే.

దీని వెల టిన్ను 1-కి రూ. 4-6-0. అంచెకూలి వేఱే.

(783) Dr. W. N. Dixit. Merchant, Poona City.

సావరన్ అండు కంపెనివారి

తామర తైలము.

ఈతైలమును 2 రోజులు తామర, ఏసుగజ్జి, దురద, తీట ఇటువంటి చర్మవ్యాధులకు పైన రాచిన యెడల మాయమైపోవును. గుణముతేదనిన డబ్బు వాపసు చేయబడును. బుడ్డి 1-కి క్రయం అ. 12.

3 బుడ్లకు పోస్టుఖర్చులు పద్దైరా లేవు.

వ్యాపారులకు 100-కి 25 కమీషను ఇయ్యబడును.

యేజంటులు కావలయును.

(1189) సావరన్ అండు కంపెని. కచ్చాలేశ్వర అగ్రహారం, మదరాసు.

గౌరీనిలయం - కార్వేటినగరం

ప్రస్తుత భాండాగారములకు విద్యార్థులకు సగము వెలకు మాత్రమే. తక్కిన వారికి

1.	శమంతకమణిజయము నాటకము	రూ. 0-8-0
2.	చెంచెయుద్ధము ,,	0-8-0
3.	ఛాయాగ్రహణ తంత్రము	0-8-0
4.	విద్యాగురువు	0-8-0
5.	శ్రీ సాంబసదాశివాయుత నామావళి	1-0-0
6.	శ్రీ సాంబశివాష్టోత్తర శత స్తుతిమంజరి	1-4-0
1-2	నొకసారి తీయువారికి	0-12-0
3-4	,,	0-12-0
5-6	,,	2-0-0
	దేవీపూజాకల్పము (1137)	3-8-0

1154

అమృతవల్లి

మనోరంజకమైన నవల.

విజ్ఞానచంద్రికా గ్రంథమండలియందు బంగారుపతకములను బొందిన కాంచనపల్లి కనకమ్మ విరచితము.

దీని వెల 1-4-0.

గ్రంథశైలి మనోహరము. కథ రసవంతము.

భావములు గంభీరములు. చదివి ఆనందించుటకు తగినది.

చిరునామా:— ఆంధ్రపత్రికా కార్యాలయము

7, తంబుశెట్టివీధి, జి. టి. మదరాసు.

కారకాంబు:— ఇది శ్రీధర్మబోధిని యను నాటకము. సంఘసంస్కారపరంపరకు మార్గ మిందు జూపబడినది. అందరు జదివితీరవలయును వెల 0—4—0 పోస్టేజి వేఱు. ఆంధ్రపత్రికా కార్యాలయము, 7 తంబుశెట్టి వీధి, మదరాసు.



మిక్కిలి మనోహరమగు సువాసన

(రిజస్టరు కాబడినది.) ఆటో దిల్ బహార్. (రిజస్టరు కాబడినది.)

ఇప్పటికాలపు రుచి కనుకూలమైన, పాటించు నుత్కృష్టమగు సువాసనలు, ఆల్కహాలుగాని, నూనెగాని, చేర్చబడకయే సిద్ధము చేయబడిన కేవల పుష్పసారము.

నీ తువాలపై కొన్ని బిందువులు చిలకరించితివో, మనోజ్ఞమగు సువాసన నిన్నావరించును.

ఈ క్రింది పరిమాణముల సీసాలలో నుండును.

చిన్నసైజు	(అర డ్రాం)	సీసా 1-కి రు	0-3-0
మధ్యరకము సైజు	1-డ్రాం	,, ,,	0-12-0
పెద్దసైజు	2 ,,	,, ,,	1-4-0
పెద్దసైజు	4 ,, లేక ½ ఔన్సు ,,	,,	2-0-0

వి. పి. ఖర్చులు రు 0-4-0 ప్రత్యేకము.

పల్లెల, పట్టణములందలి ప్రసిద్ధమగు ప్రతిషాపులలోను దొరకును. దీనికి అనేకములగు నకలుసెంట్లు కలవు. కావున, తాము కొనునపుడు సీసాపైనను, కార్డుపైనను ఆటోదిల్ బహార్ అను పేరును పరిశీలింపుడు. ఈఆటో దిల్బహారుయొక్క సలక్షణములను పరిశీలనచేయ గోరువారీ దిగువచిరునామాకి వ్రాసినచో అణాకిమ్మతుగల సువాసనకార్డు ఉచితముగ పంపుదుము.

సోలుయేజంటు: ఆంగ్లోయిండియన్ డ్రగ్ అండు కెమికల్ కంపెని, నెం. 155, జుమ్మామసీదు వీధి, బొంబాయి.

మద్రాసు యేజంటు:— మెహతా పురుషోత్తంమూల్జీ, చైనాబజారురోడ్డు, మదరాసు.

యుక్రేయిను వ్యవహారములు.

లండను, మే 2:— జర్మను ప్రకటనము యుక్రేయిను నందలి వ్యవహారములగూర్చి కొన్ని వింత సంగతుల సూచించుచున్నది. కేవులో జర్మనులకు ప్రతీకారముగ గట్టి యాందోళనము జరుగుచున్నది. దొరతనమునందలి సభ్యులు కొందఱీ యాందోళనమును బలపరచిరి. జర్మనులు వసంతకాలములో విత్తుటనుగూర్చి చేసిన తీర్మానములు దేశమునందమిత క్రోధావేశమును గలిగించినవి. రుష్యను బ్యాంకునందలి విదేశీయ ద్రవ్యపు మేనేజరును వారు పట్టుకొని బంధించిరి. యుక్రేనియను దొరతనమువారి మేనేజరును పట్టుకొనుటకు యంత్రముల సన్నిరని ఒక ప్రకటనమునందున్నది. అందువలననే ఫీల్డుమార్షలు వాను ఎయిచ్చోరను గారు వెంటనే కఠినములగు ఏర్పాటుల చేయవలసి వచ్చెను. అతడు వెంటనే సైనిక న్యాయాధికారులను నెలకొల్పి శాంతికిభంగము కలుగ జేసిన వారల కఠినముగ శిక్షించి యుక్రేనియను యుద్ధమంత్రిని ఆంతరంగిక మంత్రిభార్యను, పుర సైనికాధికారిని మరికొందరును వెంటనే ఖైదులో పెట్టించెను.

హాలండు

హాలెండు; అమెరికా.

ఆమెస్టర్డము, మే 2:— మే 1 వ తేదీ నుండియు అమెరికాకు నౌకలు పోవచ్చునని వలసదేశములమంత్రి దచ్చి తూర్పుఇండియా దీవుల గవర్నరుజనరలు గారికి తంతినంపిరి.

హాలెండు జర్మనీల సమాధానము.

లింబర్గు యనుపదారిని గూర్చి.

లండను, మెయి 5:—లింబర్గు యనుపదారిని గూర్చి జర్మని హాలెండు రాష్ట్రములకు పుట్టిన సమాధానము నందలి షరతులు జర్మని యందు కాని హాలెండులో గాని స్పష్టముగ తెలియవు. గాని యీ యనుపదారి సైనిక కార్యముల కొఱకుపయోగింపబడునని పత్రికలు వ్రాయుచున్నవి. హాంబర్గు క్రెమ్డను పత్రికాభిప్రాయము తార్కాణముగ దీసికొందము. ఇనుపదారి యొక్క ప్రాముఖ్యము నీ పత్రిక ప్రథమమున చర్చించెను. ఇనుపదారిని సైన్య వ్యవహారముల క్రింద నుపయోగింపగూడ దని హాలెండువారు అభ్యంతరము చెప్పియున్నారు. తుదకు వీరి వాదమును పూర్వపక్షమొనర్చి జర్మని వారు పై యినుపదారి విషయమున తమ వాదమును నెగ్గించుకొనిరని పై పత్రిక వ్రాయుచున్నది.

హాలెండు యినుపదారులు.

జర్మనీయుల వాదము.

లండను మెయి 5:—మిత్రమండలివారు హాలెండు వారి నౌకల నుపయోగించుచుండిరిగాన మేము హాలెండువారి యినుపదారులను సైనిక కార్యముల క్రింద నుపయోగింపవచ్చునని జర్మనీయులు వాదించుచున్నారు. ఈవాదమునకు మాంచెస్టరు గార్డియను పత్రిక యిట్లు ప్రత్యుత్తరమిచ్చుచున్నది:—జర్మనీయులు తమ యంతర్గాముల నుపయోగించి సముద్రములపై నెవ్వరి నౌకలును చరింపకుండ జేయగలమని కంకణము బూనియున్నారు. ఇది డచ్చివారి హక్కులకు భంగకరము. కనుక వారినౌకల నుపయోగించి నందువలన మిత్రమండలివారు డచ్చివారి హక్కుల నూడ్చి బలుకుచున్నారు. కాని తమ యినుపదారి మార్గములగుండ, యుద్ధసామగ్రిని జర్మనీయులు గొనిపోవునట్లు హాలెండువారనుమతించినచో, హాలెండువారి కెట్టి లాభమున్నది ?

---:o:---

ఐర్లండు సమస్య

లండన, మే 5:— లాయిడు జార్జిగారు ఫ్రాన్సునుండి మరలివచ్చిన వెంటనే వాల్టరు లాంగుగారిని, హోమురూలు బిల్లును తయారుచేయుచుండిన సంఘసభ్యులను కలసికొని వారితో అల్స్టరును గూర్చియు, సంఘములనుగూర్చియు, ఆర్థికస్థితినిగూర్చియు కొంతవడి తర్కించిరి. అంత సంఘ సభ్యులలో భేదాభిప్రాయములు గలిగెను. సభ మరియొకనాటికి చాలింపబడెను.

డెయిలీ మెయిలు:— రాజీనామా లేదియో యాధారము గలిగినదనినమ్మబడుచున్నది. సాధ్యమైనంత త్వరలో బిల్లు పార్లమెంటులో ప్రవేశ పెట్టబడునని నమ్మబడుచున్నది.

టైమ్సు:— నూతనపు ఐరిషు ప్రభుత్వమున నేపనియు బూనని మిడెల్టను ప్రభువుగారు నిరాకరించిరి.

జ్యూరిచ్చి, మే 5:— బుడాపెస్టునుండి ఇట్లు తంతి వచ్చుచున్నది. ఎన్నికల సంస్కరణముల గూర్చి వాదోపవాదం [illegible]

స్థానిక వార్తలు

---:o:---

గుమస్తాల సంఘము:— చెన్నపురియందు గుమస్తాల సంఘమును స్థాపించుటకు ఈనెల 8 వ తేదీ బుధవారము సాయంత్రము 6 గం. కు గోక్లేహాలులో సభజరుగును. సంఘసంస్థాపనమును గోరువారు సభకురా ప్రార్థితులు.

చెన్నపురి విశ్వవిద్యాలయము:— ఇంటర్మీడియేటు పరీక్షకు (ఎ) ఇంగ్లీషు డిబెయిల్డు పఠనగ్రంథములలో షేక్స్పియరు భాగమున 1250 పంక్తులకెక్కువ కాకుండవుండవలెననియు, రెండు వచనగ్రంథము లుండవలెననియు, (బి) సాధారణ పఠనమునకు మూడు పుస్తకములకంటె ఎక్కువ యుండకూడదనియు ప్రతిసంవత్సరమును ముందుసంయమున నిర్ణయింపబడినపుస్తకములు, పంక్తులకుధాన ముండవలెననియు, ప్రత్యేకముగ ఆంగ్ల సాహిత్యమునకు సంబంధించిన ప్రశ్నలుగాక ఇతర ప్రశ్నలకులన సంపూర్ణమగు మార్కులను బడయునట్లేర్పరుప వలెననియు రెండు భాగములకు నేకపర్యాయము పరీక్షకు కట్టువారు 24 రూ॥ లను ఒక భాగమునకు కట్టువారు 16 రూ॥లను చెల్లింపవలెననియు సిండికేటువారు తీర్మానించిన విధానమును ప్రభుత్వమువారంగీకరించిరి. బి. ఏ పరీక్షకు కట్టువారికి రెండు భాగములకు నొకపర్యాయమే కట్టుచో 36 రూ॥లను ఒక్కొక్క భాగమునకు 22 రూ॥లను చెల్లింపవలెననియు సిండికేటు వారు చేసిన తీర్మానమును ఆమోదింపబడినది.

చెన్నపురి రైతులవారి భూస్వాముల సంఘము:— ఈనెల 9 వ తేదీ గురువారము సాయంకాలము 6 గంటలకు కంజీవరములో కారొనేషను థియేటరులో సంఘసభ్యుల సమావేశము జరుపబడి సంఘమువారి ఉద్దేశములు అభిప్రాయములు మున్నగువానిగూర్చి గా॥ కె. చిదంబరనాథ మొదలియారు, టి. రంగాచారియరు గారును వి. పి. మాధవరావు, స్వామినాథ మొదలియారు, అ:ఖాల్ రాఘవాచారి టి. వి. వెంకటరామఅయ్యరు, ఏ. రంగస్వామిఅయ్యంగారు, దివాన్ బహద్దూర్ పి. కేశవపిళ్లె, టి. వి. గోపాలస్వామి మొదలియారుగారు నుపన్యసింతురు.

పైసంఘమువారి కార్యనిర్వాహక సంఘసభ్యుల సమావేశ మానాడు పగలు 12 గంటలకు కాంచీవరములో పఠనమందిర భవనమున జరుగును. కార్యనిర్వాహక సంఘసభ్యులు 15 గురిని ఎన్నికొనుట, ఇంతవఱకు జరిగిన పని రిపోర్టుగురించి యాలోచించుట, పల్లెలకును, నగరములకును పోయి సంఘమునకు క్రొత్తసభ్యులను ప్రోగుచేయుట ప్రాతినిధ్యని నియమించుట, శాసన నిర్మాణసభలో దీర్మానించబడిన తీర్మానము నాలోచించుట మున్నగు కార్యక్రమము జరుగును.

తూర్పుఆఫ్రికా ఆంధ్రసైనికులు.

తూర్పు ఆఫ్రికానుండి, ఎస్. కే. రెడ్డిగారిట్లు మాకు వ్రాయుచున్నారు:— ఆంధ్రమండలములనుండి, ధర్మాత్ములెందరో తూర్పు ఆఫ్రికాసైనికులకు సాహాయ్యము చేయుచున్నారు. నేను వారందరకును కృతజ్ఞతను తెలుపుచున్నాను. మే మక్కడ సైనికుల యుపయోగార్థము చేయుచున్న పని నేరవేరుచున్నది. దాని వివరములు ముందు ప్రకటితము కాగలదు. నేనిక్కడ ఆరువందల రూప్యములను వసూలుచేసి రెడ్డుక్రాసు సంఘమున కిచ్చునిమిత్తము టైమ్సు ఆఫ్ ఇండియా పత్రికకు పంపియుంటిని.

వ్యవసాయపు పనిముట్లకు పన్నులు.

కెనడాప్రజల భావము.

లండను, మెయి 5.— కెనడా దొరతనమువారి పన్నుల సూచనముల సందర్భమున టైమ్సు పత్రిక కిటుల తంతివార్తయంపబడినది:—వ్యవసాయపు పనిముట్లకు పన్నులు లేకుండ జేయవలయునని ఎదిరి పక్షమువారి తలంపుగాని వారింతవరకీ విషయమై పట్టుబట్టి యుండలేదు. పశ్చిమ భాగమున నున్న వ్యవసాయి దారులకుగూడ పన్నులు లేకయుండుటయే సమ్మతముగాని యీవిషయమును గూర్చి యొత్తిడి గలిగించి దొరతనమువారికి శ్రమగలిగింప వారయిష్టులై యున్నారు. ప్రథమకర్తవ్యము సంగ్రామ విజయమనియు, పన్నులు స్వల్ప విషయములు, అప్రస్తుతములనియు వారు వాదింతురు.

మిత్రమండలి వర్తకపు ఏర్పాటులు; స్విట్జరులండు.

బెర్నె, మే 5:— స్విట్జరులండునకును, మిత్రమండలి ప్రతినిధులకును క్రొత్త ఆర్థికపు ఏర్పాటులు జరిగినవి. వాటి ప్రకార మెనిమిది మాసములవరకును మిత్రమండలివారికి విశేషముగ కర్రలను సరఫరా చేయుటకు స్విట్జరులండు [illegible]

ప్రభుత్వ ప్రకటనలు

I వ్యవసాయము: - వ్యవసాయశాఖయందు అనుభవసిద్ధములగు నూతన విధానములను స్వయముగా పొలముల యందు రైతులకు నేర్పుటకు అవకాశము లేర్పాటుపబడినవి. స్వయముగా పొలములందు పనిచేయువారును, సేద్యపు కూలీలతోను, ఇతరులతోను పనిచేయ సిద్ధపడెడు వారును వచ్చి నేర్చుకొనవచ్చును. నేర్చుకొనుటకు వచ్చిన రైతులు పొలముల మేనేజరుకును, సహాయమేనేజరులకును, ఇతరోద్యోగులకును విధేయులుగనుండి నిదర్శనయుతమగువ్యవసాయ విద్యనభ్యసింపవలెను. అక్రమముగా ప్రవర్తించువారు విద్యావిధానము పూర్తికాకనుండే తొలగింపబడుదురు. రానుపోను ఖర్చులను నివాసభోజనవసతులను, రైతులే యేర్పాటుచుకొనవలెను. రైతులుచేయుపనికి దగినట్లు వారికివేతనములీయబడును. ఇట్లు కోయంబుత్తూరులో వ్యవసాయవిద్య నిదర్శనపూర్వకముగా నేర్చుకొనగోరు కోయంబుత్తూరు వ్యవసాయకళాశాలాధిపతికిని, హాగరినంద్యాల, సామల్కోటల యందు వ్యవసాయవిద్య నభ్యసింపగోరువారు బళ్లారిలోనుండి III I-వ్యవసాయశాఖడిప్టీడైరక్టరుకును, పాలూరులో నేర్చుకొనగోరువారు IV గ్రేడు డిప్టీడైరెక్టరు (వ్యవసాయ)కును దరఖాస్తులు పంపవలెను. ఎప్పుడెప్పుడు రైతులు చేర్చుకొనబడుదురో, ఎందరు చేర్చుకొనబడుదురో ఈయుద్యోగులే దరఖాస్తుదారులకు చెప్పగలుగుదురు. కోయంబుత్తూరులో దున్నుట, నాగళ్ళ నుపయోగించుట ఒక మాసమును, విత్తులు నాటుట ఒక మాసమును (ఆగస్టు 15 నుండి సెప్టెంబరు 15 వరకు) బెల్లము కాచుట ఒకమాసమును, వరిపైరు వేయుట విత్తనముల నేర్పఱచుట, చల్లుట, పెకలించుట, ప్రత్యేకముగా పాదుట, పచ్చఎరువును పెంచుట రెండు మాసములును నేర్పబడును. పురుషులతో స్త్రీలకును ప్రత్యేకముగా పాదుట, తూర్పారపట్టుట నేర్పబడును. హాగరియందు ఇనుపనాగళ్ల యుపయోగము (ప్రత్తి పైరుకొఱకు) జొన్నపులను చేయుట మున్నగునని నేర్పబడును. సామల్కోట యందు వరిపైరు వేయుట, విత్తనముల నేర్పఱచుట, పెకలించుట, ప్రత్యేకముగా నాటుట, పచ్చఎరువు వేయుట మూడు మాసములలోను, చెఱకుపైరు వేయుట, బెల్లముచేయుట, వరుసగ నాటుట రెండుమాసములును, వరిమొక్కలను వేఱొకచోట పాతుట,విత్తనముల నేర్పఱచుట ఒకవారమునను నేర్పబడును.

బొంబాయి ప్రత్తి.

మే 2 వ తేదీని ప్రత్తివ్యాపార సంఘమువారి ప్రకారము బంగాళపు ప్రత్తి (1) 615, (2) 600, (3) 545, (6) 495 సింధు పంజాబు ప్రత్తి (1) 610, (2) 595 (2) 540 ఖాందేష్ (3) 590, హింగంఘాట్ వార్దా (2) 675, (3)655 నాగపూరు కంప్టి (2) 675, (3) 655 యొట్మాల్ (2) 665 ధర్మాంగాంపుల్గాం (2) 655 అమరావతి (2) 655 అకోలా ఖాంగాం (2) 650, (3) 630 ముక్య (2) 605, (3) 580 బ్రోచ్ (1) 715, (2) 710, (3) 702 కాడివీరంగాం (3) 700. (1) అతిప్రశస్తము,2 ప్రశస్తము, 3 కడుమంచి 4 మంచి.)

హిందూపరిశ్రమలను వృద్ధిపరచుటకు:— ఎం. కె. గాంధిగారు ఈనెల 5 వ తేదీని చంద్నిచౌక్కులో ఢిల్లీస్వదేశిస్టోరులను వేలకొలది సమావేశమైన హిందువులు చూచుచుండగ తెరచిరి. 2 లక్షల 50 వేల రూ॥ల మదుపుతో స్టోరులు బయలు దేరింపబడినవి. డైరక్టర్ల బోర్డునకు రాయబహదూర్ సుల్తానుసింగు గారు అధ్యక్షులుగ నున్నారు. హిందూదేశమందు తయారుచేయబడిన ఏసామానైనను కొని హిందూ పరిశ్రమలను వృద్ధిపరచ నుద్దేశముతో నీస్టోరులు స్థాపింప బడినవి.

Warri Operations Ended.

Chief Submits.

SIMLA, May 5.

Press communique:—The Warri operations have been successfully concluded. The Government terms were announced at Khan on the 2nd May and were signed by the Warri Chief and the tribal headman. The former had on behalf of himself and the tribe expressed contrition for their late misdeeds and guaranteed good behaviour for the future. Withdrawal of troops from Warri country has commenced.

C-in-C's Reply.

To the Queen.

SIMLA, May 5.

(Delayed in transmission.)

The following reply has been sent Home through the War Office by the Commander-in-Chief in India to the recently published message from H. M. the Queen:—The following for H. M. the Queen:—The army and air force in India are profoundly touched by Your Majesty's gracious message. With the help of God we will not fail to be worthy of the trust you have confided in us.

The Government of India hope to be able to issue a [illegible] announcing the terms of the second Indian War [illegible] on or about the 11th May.

The Great War.

—(o)—

(Reuter's Agency)

Western Front

The Battle Situation Reviewed.

Effect of Enemy's Heavy Losses.

LONDON, May 4.

Reuter's correspondent at the French Headquarters, wiring to-day, says:—Under the German blows the Allied armies have been welded together as never before, and there is now no point of junction at which the Germans can thrust. The process of welding together the two armies is complete, but will not stop there. French and British divisions will be moved about the solidly knitted front at the wish of our high command as freely as German divisions. Against the enemy's territorial gains must be set the fact that he had to engage 140 divisions in five weeks. A considerable number of these have been twice engaged, and some thrice. Adding these reappearances makes the total of 186 engagements of divisions, equivalent to a mass of two and half millions of men whom the enemy have already put into the battle. As German divisions are never withdrawn until they have sustained severe loss, on the average 2,500 men, it is reasonable to reckon the enemy's loss since the beginning of the battle at not less than 350,000. The Germans began the offensive with a reserve of 850,000 in depots in France and at home. Behind these is only the 1920 class consisting of youths, half of which are under eighteen. The enemy's genuine fighting reserve is thus half exhausted before he has covered anything like half the distance to his goal. The reckless employment of divisions has left him with a total of sixty-six out of 206 in France, which have not yet been engaged. Of these twelve are Landsturm divisions which cannot be used for the purpose of offensive. The Germans thus can have little hope of the remaining sixty divisions accomplishing what the first 140 failed to achieve. Already the German staff must be anxiously realising that their reserves of fresh troops are not greater than those under General Foch.

The Impending Battle.

Commenting on the impending battle the correspondent believes that the Germans are unable to re-assemble the conditions which rendered the manoeuvre at Riga possible, but they will endeavour to repeat the surprise blow which answered so well in March. The difficulties of manoeuvring large masses of troops brought into the battle line are too great to permit of their disengagement. The main lines of the attack along the Somme towards Amiens and in Flanders upon Hazebrouck are unlikely to be changed, but experimental local assaults are possible with a view to opening up new sectors of attack, such as produced unexpected success against the Portuguese recently.

Enemy's Offensive Begun.

Object to Force Hill Chains West of Kemmel.

Crushing Hurricane Bombardment.

French Sending "Save Our Souls" Signals.

LONDON, May 5.

Reuter's correspondent at Headquarters wiring to-day says:—There are unmistakeable signs that enemy is resuming his effort to force the hill Chain west of Kemmel. Last night he opened tremendous bombardment of Scherpenberg and the neighbourhood of Mont Rouge lasting a considerable time. A crushing hurricane bombardment upon Anglo-French line north of Laclytte to south of Mont Rouge was resumed this morning and half an hour later the French were sending up S. O. S. Signals. No details are available at present.

Attack on Ypres.

Vigorous Response to Enemy's Bombardment.

LONDON, May 5.

[10 20 P. M.]—To-night's communique from Marshal Haig says:—Enemy's bombardment this morning southward and southeastward of Ypres was vigorously returned by British and French artillery and no fresh attacks developed. Infantry fighting was confined to local engagements at different points. In successful minor operations carried out during the night of the 3rd. of May in Singes Sector we took forty prisoners. We completely repulsed an attempted local attack under cover of heavy artillery barrage early this morning southward of Locon. The French made progress at Locre Sector taking fifty prisoners. The British on the right of the French also made progress in the neighbourhood of Meteren.

Aviation Communique from Sir. D. Haig.

LONDON, May 5.

In a communique with regard to aviation, Marshal Haig says:—Good visibility on 3rd May assisted co-operation of our aeroplanes with artillery. Bombing was carried out with the utmost vigour. Over twenty tons were dropped on Chaulnes, Tournai and Labassee railway stations and on Estaires, Marceloave, Menin, Comines and Middelkerke. There was fierce fighting throughout the day. We brought down twenty eight German machines and drove down five. Our anti-aircraft guns shot down three within our lines. Eleven of ours are missing. Our night-flying machines in spite of mist and bad weather dropped two tons of bombs on Chaulnes and Juniville railway junction. All machines returned.

German Defeat at Ypres.

Changed Tone of German Experts.

LONDON, May 5.

It is noteworthy that, with the lull in fighting since the German defeat at Ypres, all German talk of the Kaiser's battle has vanished. The German experts in newspapers are now instructed to warn the people that no new Sedan is possible, that Ypres is very strong, that the British are very stubborn, and that after all Ypres is of no importance for the Germans. They declare that the German command may decide not to take Ypres.

A Timely Warning.

General Sir William Robertson's warning is commented upon in London as timely. It is pointed out that one reason why American intervention is not active sooner in some fields is because America made arrangements for intervention on an immense scale and she realised that a successful offensive against Germany might be necessary to win the war.

General Foch Optimistic.

PARIS—M. Clemenceau, questioned with regard to the results of the Inter-Allied Council, expressed satisfaction at the situation on the front, stating: "General Foch is optimistic, that is all I can say."

Severe Air Fighting.

Eighteen Enemy Machines Destroyed.

LONDON, May 5.

(1-55 A. M.)—In a communique with regard to aviation F.-M. Sir Douglas Haig says:—In spite of the haze on 2nd May we dropped three and a half tons of bombs on Bapaume and other targets. There was severe air fighting. We brought down fourteen and drove four enemy machines out of control. Five of ours are missing. Our night flying machines dropped five and half tons of bombs on Chaulnes, Juniville railway junction, Bapaume and Caix. We also dropped three heavy bombs from a low height on the lock gates at Zeebrugge. We successfully raided on the 3rd May the railway station and sidings at Thionville and again raided the Carlschutte works. We observed bursts on the station and siding and the gasworks. All of our machines returned.

Intense Enemy Bombardment.

(12-50) A British communique says:—We slightly improved our position northeast of Hinges, capturing two machineguns. The French secured prisoners in a successful local operation in the Locre sector. Enemy artillery on the morning of the 4th opened an intense bombardment of the French and British positions from the neighbourhood of Locre to southward of Ypres and have shown great activity in the Nieppe forest and Meteren sectors.

Air and Artillery Activity.

(1-55 A. M.) Last night's French communique said:—There was fairly great reciprocal artillery activity north and south of Avre and on the right of the Meuse. Our artillery dispersed enemy concentrations south of Villers-Brettonneux and towards Castel. During the 2nd May eight enemy aeroplanes were brought down and twelve were compelled to descend in their own lines. Twenty-seven thousand kilogrammes of projectiles were dropped on stations, bivouacs, and Cantonments at Ham, Nesle, Roye, Chaulnes, St. Quentin and Jussy, and eight thousand kilogrammes of bombs were dropped on enemy establishments at Rethel and the railway station at Asfeld Laville.

Allies Take Prisoners.

LONDON, May 5.

(10-30 P. M.)—A British communique says:—In co-operation with the French we took prisoners in local fighting southward of Villers-Brettonneux. Enemy artillery was active northward of Albert.

LONDON, May 5.

The French communique says:—There was fairly lively bombardment in the region of Avre.

Italian Front

LONDON, May 5.

The Italian communique says: The British and Italian aviators have been active bringing down twelve hostile machines yesterday.

Fighting Activity on the Italian Front.

LONDON, May 5.

A wireless Austrian official message says:—There was fighting activity of considerable violence on 2nd May, on the whole of the Italian front from Guidicaria Valley to the Adriatic.

An Early Austrian Offensive Against Italy Foreshadowed.

LONDON, May 5.

An announcement from Vienna that the Emperor accompanied by General Von Arz, Chief of the General Staff and a high German Military Representative, has gone to the Italian Front is regarded in some quarters as foreshadowing an early Austrian offensive.

Palestine Front

Successful Enemy Attack.

LONDON, May 5.

An official communique from Palestine says:—We resumed operations eastward of the Jordan on the 1st May. While the infantry attacked the enemy in the foothills southwestward and southward of Essalt, Australian mounted troops entered the village, taking prisoners 33 Germans and 317 Turks. During these operations a mounted brigade which watched the crossings of the Jordan at Jisreddanie was attacked and forced back by a superior enemy force which crossed the river during the night. Horse artillery batteries supporting this brigade in most difficult, broken country were obliged to abandon nine guns. Necessary support for the detached brigade was immediately forthcoming. Operations are proceeding. We repulsed local attacks at several points westward of the Jordan.

Arab Successes in Palestine.

Hedjaz Railway Destroyed.

LONDON, May 5.

Cairo: April 26th:—Since 11th April Sherif Faisal's Army in the Maan area has captured Shadirelhaj station, ten miles south-east of Maan and destroyed a thousand rails and three culverts and taken prisoners a small garrison. They occupied Jerdun station, took prisoners two hundred, and destroyed three thousand rails between Jerdun and Maan, stormed a position south of Mann, and occupied the station of Maan and took seventy-two prisoners but were obliged to fall back to positions dominating the town and the railways. A mobile column of armoured cars and camelry in five days destroyed three stations, rolling stock, eight kilometres of railway and twenty bridges and culverts. The Turks have been driven out of the whole sector between Maan and Midowara.

LONDON, May 5.

In connection with the abandonment of nine guns mentioned in the Palestine communique, it is officially announced that the horses and detachments were safely withdrawn.

Great Britain

THE PREMIER INTERVIEWED.

Hopeful Situation at the Front.

All Generals Confident.

LONDON, May 5.

Mr. Lloyd George, interviewed by Reuter, when asked for impressions of his visit to the Armies said:—I saw Generals Foch, Haig, Petain, Pershin Byng, Rawlinson and other officers of the Higher Command. They were all very confident. I saw a very large number of regimental officers and soldiers, who have actually been in the fighting line during the last six weeks of very strenuous work, and their confidence is also amazing. I met no Pacifists or Pessimists among them. They could not in the least understand wrangles in certain quarters in England, which seemed to proceed on the assumption that they had been defeated, and that the only question of importance was, as to who was to blame. Apart from the mishap of the first few days, which they all recognised, they were confident that they were winning and inflicting great losses on the enemy.

Mr. Lloyd George continued:—When enemy get ground the Generals said we make them pay an enormous price. In these offensives the Generals said, "You can always buy land if you are prepared to pay purchase price, but the cost for the Germans is great and increasing". The Generals were certain that Germans would soon be sorry that they had committed themselves to these attacks, even if they were not already so. That was the general feeling which the Premier found among men of all ranks of British and French armies. Asked what about the American Army, the Premier said that a good number are already here, and many more will pour in steadily during May. The French, who saw their fighting in the battle lower down the line, said they were first class fighting meterial, full of courage, resource, and very keen. The Germans have rendered at least two great services to the allied cause. They have accelerated the advent of the American troops and made unity of command at last a reality. The French and the British are fighting in close comradeship, each with full appreciation of the qualities of the other. The message I bring from the British army to the people at home is "Be of good cheer, we are all right".

Allied War Council Meets.

LONDON, May 5.

The Press Bureau states that Mr. Lloyd-George and Lord Milner have returned from France, where they attended meetings of the fifth session of the Supreme War Council. The meetings were also attended by M. Clemenceau and Signor Orlando and Allied naval and military advisers, including General Foch, F. M. Sir Douglas Haig, and Generals Pershing and Petain.

The Irish Riddle.

Mr. Lloyd George Interviewed.

Hopeful Adjustment Anticipated.

LONDON, May 5.

Mr. Lloyd George immediately on his return from France met Mr. Walter Long and the Committee drafting the Home Rule Bill, and discussed the clauses concerning Ulster and Customs and Finance, on which disagreement has risen. The conference was prolonged.

The "DAILY MAIL" believes that a basis of adjustment was reached and it is hoped that the measure will be introduced before Whitsuntide.

The "Times" says that Lord Middleton has declined to participate in the New Irish Government.

Home Rule for Ireland.

Premier's Answer to Memorial.

LONDON, May 5.

Replying to a memorial signed by over sixty thousand Irish residents in Britain favouring the immediate grant of Self-Government to Ireland, the Premier says:—'There is no object which I have more closely at heart than to assist in composing this ancient controversy. I am bound to say, however, that the difficulties which are sufficiently great, have not been rendered easier of settlement by the challenge to the supermacy of the United Kingdom Parliament in that sphere which has always been regarded as properly belonging to it by all advocates of Home Rule which has recently been issued by the Nationalist Party and the Roman Catholic hierarchy in concert with the leaders of Sinn Fein.

British Lads of 19 to be Sent to the Front.

Duration of War Indefinite.

LONDON, May 5.

At the annual meeting of the Church Army, Sir William Robertson stated that large numbers of soldiers under nineteen would arrive at the front in the immediate future. All were splendid boys. The war was likely to last a long time yet but no sane man would dare to estimate how long.

ఫ్రాన్సు

మిత్రమండలివారి యుద్ధసభ.

లండను, మే 3:— వార్తాసంఘమువా రిట్లు తెలియ జేయుచున్నారు. లాయడుజార్జి మిల్నరు ప్రభువుగారలు ఫ్రాన్సునుండి మరలివచ్చిరి. అచట జరుగుచున్న యుద్ధసభవారి అయిదవ సమావేశమున జేరిరి. ఎం. క్లెమెంసో, సిగ్నరు ఆర్లాండో గారలును జనరలు ఫాషు, సర్ డగ్లసు హేగు, జనరలు పెర్షింగు జనరలు వీగేయును మొదలగు కాలిక సైనిక సలహాదారులును సభకుబోయి.

శత్రుసైనికులను బంధించుట.

లండను, మెయి 1:— పరాసు సేనలు తమకు సహాయ మొనర్చుచుండ, విల్లర్సు బ్రిటానోరంగ సంగ్రామమున తాము వైరి సైనికులను బంధించితిమనియును, అల్బర్టున కుత్తరమున వైరి శతఘ్నిదళములు విజృంభించెననియును ఆంగ్లేయులు ప్రకటించుచున్నారు.

వాయుమండలమున ఘోరమగు సంగ్రామము.

యంత్రములు 18 ధ్వంసమగుట

లండను, మే 4:— 2-వ తేదిని సాయంత్రమువరకు మంచి దృష్టి కవరోధమైనను, బ్యూపాము మున్నగు స్థానములపై మా విమానములు 3½ టన్నుల బాంబులను వేసినవి. వాయుమండలమున ఘోరమగు యుద్ధము జరిగినది. ఆసంగరమున శత్రు విమానములు 18 టిని పాడొనర్చితిమి. మా విమానములు 5 గాన వచ్చుటలేదు. పార్నెను, బ్యూపాము, కెయిక్సు, జూవిసెలు మున్నగు స్థానములపై మా వైమానికులు 5½ టన్నుల బాంబులను వేసిరి. జీబ్రూగ్గులాకు ద్వారములపై 3 పెద్దబాంబులను వేసితిమి. నిన్నటి దినమున దియాన్విల్లు రైలు స్టేషనునున్న కాన్లు షూటు కర్మాగారములనున్న ముట్టడించితిమి. మా యంత్రము లన్నియు మరలినవని ఫీల్డు మార్షలు హేగుగారు తెలియజేయుచున్నారు.

శత్రువులు ఫిరంగులను గాల్చుట.

లండను, మెయి 4:— హింజెసు యీశాన్యభాగమున కొంచెము మరఫిరంగులను బట్టితిమి. ఈ ప్రదేశమున మాస్థితిగతులనుకూలముగనున్నవి. లోక్రెరంగమున జరిగిన యొకచిన్నయుద్ధమున పరాసువారు వైరి సైనికులను గొందర బంధించిరి. లోక్రె దక్షిణ భాగముననుండి ఈప్రెసువరకును వ్యాపించి యుండిన ఆంగ్ల పరాసు స్థానములపై శత్రువులు 4 వ తేదిని తీవ్రముగ ఫిరంగుల ప్రేల్చిరి. నిప్పె ఆరణ్యముననను, మెటిరను ప్రదేశమునను వైరిసేన విజృంభించె నని ఆంగ్లేయులు ప్రకటించిరి.

పరాసువారి ప్రకటనము.

శత్రుసేనలను చెదరగొట్టుట.

లండను, మెయి 4:— నిన్నటిరాత్రి పరాసువారిట్లు ప్రకటించిరి:— ఏవరు ఉత్తర దక్షిణ భాగముల యందును మ్యూజునది కుడిగట్టునను, శతఘ్నియుద్ధము దారుణముగ నుండెను. విల్లర్సు బ్రిటానో దక్షిణమునను, కాస్టెలు తట్టునను గూడిన శత్రుసేనను చెదరగొట్టితిమి. మొన్నటిదినమున వైరి విమానములు 20 పడగొట్టి బడినవి. హాము, నెజిలు, రోయి సాల్నెను, సెంటుక్వెంటిను, జెస్సి ప్రదేశములయందుండు సైనికస్థానములు, స్టేషనులు మున్నగువానిపై 27 వేల కిలోగ్రాముల ప్రేలుడుగుండ్లును, రెథేలు సైనికస్థానములు ఆస్పెల్డు లావిల్లుస్టేషనుపై 8 వేల కిలోగ్రాముల బాంబులున్నా వేయబడినవి.

సంగ్రామ వ్యవస్థ, పునర్విమర్శనము.

శత్రువుల నష్టములు, పర్యవసానము.

లండను, మెయి 2:— పరాసువారి ప్రధాన స్థానముల నుండి రైటరు విలేఖకుడు నేడిట్లు తంత్రీవార్త నంపుచున్నాడు: జర్మనీయులు తలపెట్టిన సంగ్రామము కారణముగ, మిత్రమండలి సైన్యముల యందు సహకార మధికమై, వర్తమానమున మన సైన్యపంక్తి యందె చ్చటను చొచ్చుకొనుట కవకాశము లేకయున్నది. జర్మనీయులు సంగ్రామరంగమున నెంతస్వేచ్ఛతోడ తమదళములను త్రిప్పుచుండిరో, అంతలాఘవముతోడ నీయుభయ సైన్యములు నీ బలమగు రంగమున అటునిటు త్రిప్పబడును. ఇట్లీసైన్యముల మార్పవలసినదని ఉన్నత సైనికోద్యోగులు కోరియున్నారు. శత్రువులు కొంతప్రదేశము నాక్రమించియుండిరనుట సత్యము గాని 5 వారముల కాలమున వారు 140 డివిజనుల సేన నుపయోగింపవలసియుండెనని గమనింపవలసియున్నది. ఈ సేనలలో చాలభాగము రెండు సార్లు యుద్ధమునకు వచ్చియున్నది. మరికొన్ని మూడుమార్లు యుద్ధమున పాల్గొని యుండెను. బలముగ నష్టముల నొందిన సేనను తప్ప తక్కిన వాటిని వెనుకకు రప్పించు నాచారము జర్మనీయుల యందు లేదు. డివిజనుకు 2500 మంది నష్టమైనచో ఆ డివిజనును జర్మనీయులు యుద్ధభూమినుండి తప్పించుదురు. ఈ తీరున లెక్క జూచిన యెడల జర్మనీవారు, అవస్కందన ప్రారంభముననుండియు 3,50,000 మంది సైనికులను గోల్పోయి యుందురు. సమర మారంభమగు సరికి జర్మనీ వారికి 8,50,000 సైన్యము నిలువయుండెను. ఇంతియగాక 1920 సం॥పు తరగతి పటాలములు గూడ జర్మనీయులకుండెను. ఈ పటాలములయందలి సైనికులు కేవలము బాలురని చెప్పవచ్చును. జర్మనీయుల రిజర్వుదళము సంగోయభాగ మంతమయ్యెను గాని వారు తమ గమ్యస్థానము చేరుకొనలేరు. ఈస్థానమునకు వారు సగము మార్గమునకు మాత్రమే వచ్చిరి. ముందువెనుక లాలోచింపక సైన్యములను వ్యయపరచుట చేత ఫ్రాన్సునందలి 206 డివిజనులలోను జర్మనీయుల కిపుడు 66 మాత్రమే మిగిలియున్నవి. ఈసేనల నింకను సమరభూమికి గొనిరాలేదు. ఈ 66 డివిజనులలోను 12 డివిజనులు అవస్కందన కార్యముల కుపకరింపవు. 140 డివిజనుల సేనతోడనె తమ యుద్యమమును నెరవేర్చుకొనజాలని జర్మను లీ 60 డివిజనుల తోడ కార్య సాఫల్య మొనర్చుకొనజాలరు.

సంభవింపనున్న పోరాటము

పైవిషయమును గూర్చి విలేఖకుడిట్లు వ్రాయుచున్నాడు:— రీగా అవస్కందనము ప్రారంభింప నవకాశ మొదవిన పరిస్థితులను జర్మనీయులు మరల సమకూర్ప జాలరు. గాని గత మార్చి మాసమునందువలె వారు మరల నాకస్మికముగ ముట్టడింతురు. సోము ప్రదేశమునందు ఏమియున్న వైపునను, ఫ్లాండర్సులో హేజ్ బ్రూకు వైపునను ముట్టడులు జరుగును గాని క్రొత్త ప్రదేశముల యందు ముట్టడులను ప్రారంభించు నుద్దేశముతోడ జర్మనీయు లచ్చటచ్చట సంగ్రామమును జరుపుదురు. ఇటీవల పోర్చుగీసు వారి నాకస్మికముగ ముట్టడించి జయమందినట్లె మున్ముందు జర్మనీయులు నూతన ప్రదేశముల యందు ముట్టడించి యాకస్మిక విజయములను పొందజాలుదురు.

ఈప్రెసురంగమున జర్మనీయు లోడిపోవుట

లండను మెయి 3:— జర్మనీయులు ఈప్రెసువద్ద అపజయమునుపొంది యారంగమున విరామమేర్పడినది మొదలు, కెయిజరు విజయమును పొందెనను ప్రగల్భములు రూపుమాసినవి. ఈప్రెసు కడుబలిష్ఠమై యున్నదనియు, ఆప్రదేశమంత ప్రాముఖ్యము గాదనియు, ఆంగ్లేయులు మిగుల పట్టుదలతో పోరాడుచున్నారనియు, ప్రజల కుద్బోధింప వలసినదనియు సైనిక విలేఖకులు పత్రికలయందు వ్రాయవలసినదనియు వారి కనుజ్ఞయైనది. ఈప్రెసునుబట్టవలదని సైనికోద్యోగులు నిశ్చయించినను నిశ్చయింపవచ్చునని విలేఖకులు వ్రాయుచున్నారు.

ఇంగ్లాండు బ్యాంకి.

క్రొత్తయుద్యోగి.

లండను, మెయి 4:— సర్ గోర్డను నెయిర్ను గారు బ్యాంకి పరిపాలకులుగ (జనరలు మేనేజరు) నేర్పరుపబడిరి. ఈయేర్పాటును పత్రికలు పొగ్డుచున్నవి. ఇందువలన గవర్నరు, డిప్యూటి గవర్నరులకు విశ్రాంతి యలవడి వారు యుద్ధసంబంధమగు ఆర్థికవిషయములకు తమకాలమును వినియోగింప గలరు.

సంధిని గూర్చి నూతనయత్నము.

లండను, మెయి 3:— మున్ముందు సంధి యత్నములు జరుగునని రాజకీయ వ్యవహారస్థు లభిప్రాయపడుచున్నారని వాషింగ్టనునుండి తెలియవచ్చినదని టైమ్సు పత్రిక వ్రాయుచున్నది. పోపుగారు మధ్యవర్తిగ వచ్చినను గూడ వారి పలుకు లాలకింపబడవు. సంధి సూచనము లేమైననుండిన నవి జర్మనినుండి రావలయు ననియును యుద్ధరంగమున మిత్రమండలివారందరే తీరున జర్మనీయుల నిటీవలి యవస్కందనమున నెదిరించిరో, ఆ తీరుననె వారీసంధియత్నములయెడ నేకాభిప్రాయులై యుందురని టైమ్సు పత్రిక వ్రాయుచున్నది.

రాబర్టు సెసిలు ప్రభువు.

జర్మనీయులు మున్ముందు సంధినిగూర్చి కుట్రల నొనర్పనున్నారని వదంతికలదు. ఈసందర్భమున రూటరువార్తాస్థానమువారు సెసిలు ప్రభువుతోడ ముచ్చటింప నాత డిట్లు చెప్పెను:— పశ్చిమరంగపు టవస్కందనమున కిది పర్యవసానమని నాయభిప్రాయము. ఈ పన్నాగమును జర్మనీయు లిదివరలో ననె తలంచి యున్నారు. స్వదేశీయులను మోసపుచ్చుటయె యీ నూతనయత్నముయొక్క ముఖ్యోద్దేశము. తూర్పుదేశముల వాణిజ్యసంపత్తియు తమ స్వాధీనము గుటకై పశ్చిమరంగమున యుద్ధమును జరుపవలయునని జర్మనీయు లుద్దేశించి యుండవచ్చును. రష్యాయందు పలుకుబడిని సంపాదించుకొని, ఆదేశపుసంపద సహాయమున సంగ్రామమును చిరకాలము సాగించి, లోకమున కజేయులమై యుండవలయునని జర్మనివారితలంపు. రష్యానుండి విరివిగ సప్లయిలు లభ్యము కాగలవని జర్మని పాలకులు తమ ప్రజల నాసపెట్టుచున్నారు. తమ దేశము గుల్లయైనదనియు, దానిపై నాధారపడియుండ జాలమనియు జర్మనివారికి స్పష్టముగ దెలియును. మిత్రమండలివారి నోడింపలేకపోయితిమేని సంధిని గూర్చి బలమగుయత్నముల నారంభింతమని జర్మనీయులు నిశ్చయించియున్నారు. సంధినిగూర్చిన యీయవస్కందనము ముఖ్యముగ నింగ్లాండు దేశముపై గురిచేయబడును. ప్రథమమున జర్మనీయులు ఆంగ్లరాష్ట్రమునకు లఘువుల నొసగ బ్రారంభింతురు. అనంతరమున తామెంతయు మితత్వమున సంచరించితిమని జర్మనీవారు తమ ప్రజల కుద్బోధింతురు గాని జర్మనీయు లొసగబోవు లంచములు మనల నాకర్షింపజాలవు. వానివలన సంధి లభ్యము కానేరదని సెసిలు ప్రభువు చెప్పెను.

పత్రికాభిప్రాయములు

జర్మనీయు లొనర్పనున్న మహాయత్నమును పత్రికలు చర్చించుచున్నవి. తుదివరకును పోరాడి, తా మేధర్మముల కొరకై పోరాడుచుండిరో వాని స్థాపించునవరకు ఆంగ్లేయులు గాని మిత్రమండలి గాని సంధి యొనర్చుకొనవని పత్రికలు వ్రాయుచున్నవి.

జర్మనివారు మిత్రమండలిని ముట్టడించి యా ముట్టడియందు సఫలమనోరథులు గాక తదనంతరమున మిత్రమండలి రాష్ట్రములందన్నిటియందును సంధిని గూర్చి బలమగు యత్నముల నొనర్తురని పలువురు తలంచుచున్నారు. ఈ తలంపు వ్యర్థముగాదని స్ఫురించుచున్నది. జర్మనీయులు సంధి లభ్యము కావలయునని చాల నాశింపుచున్నారని లోకమును మోసపుచ్చు నుద్దేశముతోడ జర్మనీ వారియేజెంట్లచ్చటచ్చట, జర్మనివారు ఆహారపదార్థములు లేక బాధపడుచున్నారని ప్రజల కుద్బోధింప నారంభించిరి. సంధి చేసికొనవలయునను భావమును మిత్రమండలివారేమాత్రము సూచించినను, సాధారణమగు షరతులపై జర్మనీయులు సంధి చేసికొందురని యిటీవల నింగ్లాండు మున్నగు మిత్రమండలి దేశములకు విచ్చేసిన తటస్థదేశీయులు కొందరు తెలియబరచిరి. జర్మని స్థితిని గూర్చి మిత్రమండలివా రవలంబింప వలసిన విధానమును సూచించు కొన్ని సూచనములకు గూడ నీ రాయబారులా యా దేశములయందొనర్చియున్నారు, ఈ కుట్రలన్నియు నే మూలకముగ బయలువెడలినవో స్పష్టముగ దెలియును. మార్చి నెలయందు జర్మనీయు లొనర్చిన ముట్టడియందు మిత్రమండలివారి పంక్తి యెంతబలముగ నుండెనో, జర్మనీయులు ప్రారంభింపనున్న యీ నూతనమగు సంధికుట్రయందుగూడ మిత్రమండలివారంత గాఢమగు నభిప్రాయైక్యత కలిగియుండ గలరని టైమ్సుపత్రిక వ్రాయుచున్నది.

డెయిలి మెయిలు యిట్లు వ్రాయుచున్నది:— ఏ కార్యమును లేకయె కొందరు తటస్థదేశీయు లింగ్లాండునకు రానారంభించి యున్నారు. బోల్షివిక్కులు, ఉక్రేనియనులు మున్నగువారివలె ఆంగ్లేయులను వంచింపజాలమని యీ రాయబారులించుక గమనించిన యెడల వారలకు క్షేమకరమగుటయే గాక ప్రమాదమునుండి గూడ వారు తొలగ గలరు.

డెయిలి ఎక్సుప్రెసు యిట్లు వ్రాయుచున్నది:— సంధిని గూర్చి జర్మనీయు లొనర్పనున్న మహా యత్నమున కింగ్లాండు రాష్ట్రమున పునాదినిడిన యాతడొక హాలెండు దేశీయుడు. ఈత డధికారుల యొద్దకు బోయి అనధికారముగ కొన్ని సూచనముల నొనర్చి యుండెను. గత వత్సరమున సంధి యత్నములను నిరాకరించి నందు వలన, జర్మనీ యందలి పౌర పక్షము సైనిక పక్షమును పారద్రోలజాల నసమర్థయయ్యెను. కావున వర్తమానమున నేదియొ యొకరీతిని సమాధానపడుట కర్తవ్యమని ఆ హాలెండు దేశీయుడు వారలతో ననెను. ఏదియొ యొకతీరున సమాధానపడుట తమకర్థముకాదయ్యెనని ఆంగ్లోద్యోగులు ప్రత్యుత్తరమీయ "అట్లయిన జర్మనియందు అపక్వపదార్థ మనునది 'కలికముకైన' నుండదని" రాయబారి బదులుచెప్పెను. పాలింపనున్న గు వ్యాపారస్థు లీసంధికుట్రకు కారకులై యుండవచ్చునని డెయిలి ఎక్సుప్రెసు పత్రిక వ్రాయుచున్నది.

శతఘ్నిసమరము.

లండను, మెయి 5:— ఏకరు రంగమున శతఘ్నిసమరము తీవ్రముగ నుండెనని పరాసువారు ప్రకటించుచున్నారు.

వైమానికదళములు.

శత్రువిమానముల పడగొట్టుట.

లండను, మెయి 5:—నిన్నటి దినమున ఆంగ్ల పరాసు వైమానికులు శత్రువుల నెదుర్కొని వారి యంత్రములు 12 టిని గూల్చిరని ఇటలి ప్రకటనమున వివరింపబడినది.

ఇటలీ

ఇటలీ; ఆస్ట్రియా అవస్కందనము.

లండను, మే 5:— చక్రవర్తిగారు జనరలువాను ఆర్జ గారితోడను జర్మను ఉత్తమసైనికాధి కారప్రతినిధితోడను ఇటలీరంగమున కేగిరనియు, ఇందువలన త్వరలో ఇటలీరంగమున నాస్ట్రియను లవస్కందన మారంభమగునని కొందఱు తలంచుచున్నారనియు వియన్నాలో తెలుపబడెను.

ఇటలీరంగమున తీవ్రమగు పోరు జరుగుట.

లండను, మే 5:—ఆస్ట్రియా అధికారుల వాయువార్తా సందేశము: గ్విడికారియాలోయ నుండి ఆడ్రియేటికు వరకును గల ఇటలీరంగ మంతటను మేనెల 2 వ తేదీని చాల భయంకరమగు పోరు జరిగెను.

అమెరికా

అమెరికా యుద్ధవ్యయము.

వాషింగ్టను, మే 4:— వెంటనే యారంభింప బడు కార్యక్రమమునకు గాను సుమారు 1500 కోట్లడాలరులు వ్యయమగునని యుద్ధకార్యదర్శి బేకరుగారు సెనెటు మిలటరీ కమిటీవారికి తెలియజేసిరి.

రబ్బరు వర్తకము.

వాషింగ్టను, మే 2:—యుద్ధవర్తకసంఘము వారు ఆపక్వపురబ్బరును నిర్బంధకపు దిగుమతులలో జేరిరి. మే 1వ తేదీ నుండియు మంచిరకము పౌను విలువ 62 సెంటులుగ నియమింపబడగలదు. 63 సెంటులరకమొకటియు 68 సెంటులరకమింకొకటియు నుండగలవు.

నార్వే; అమెరికా

క్రిష్టియానా, మే 4:— నార్వే అమెరికా లొక యొడంబడికను జేసికొనిరి. నార్వే వారి ఓడలను కొన్నిటిని వాడుకొనుచు అందులకు ప్రతిఫలముగ అమెరికా సంయుక్త రాష్ట్రములు నార్వేకు కొన్ని అత్యవసరమగు వస్తువుల నంపుటకు ఏర్పాటులు జేసికొనబడినవి.

ఆఫ్రికా

బోయరు సేనాని.

కేపుటౌను, మే 2:—శాసనసభ్యుడును, విశేషకీర్తి ప్రతిష్ఠలగాంచిన బోయరు సేనానియు నగు జనరలు మైబరో గారు, యూరపునందైనను, మెసపొటామియా యందైనను రణరంగమున పనిచేయుటకు తన్ను నియోగింపవలసినదని జనరలు బోథా గారిని కోరిరి. బోథాగారు సంతోషముతో వారి కోరికనంగీకరించిరి. అయినను సైనికులజేర్చుటలో నిష్ఫలమైన కోగా పెక్కుడుసహాయ మొనరింపగలరని ఆడు చెప్పెను. తరువాత నతడు సైనికోద్యోగిగ నియమింపబడనిచ్చునని తలంపబడుచున్నది.

బెల్జియము

జీబ్రూగ్గు వ్యవహారము.

లండను, మెయి 3:—జీబ్రూగ్గు యొద్ద కలిగిన నష్టమును పూరింప జర్మనీయులు విశేషముగ శ్రమపడుచున్నారని రైటరు వార్తాస్థానమునకు తెలియవచ్చెను. కాలువయందు ముంచబడిన నౌక లింతవరకును తీసివేయబడ లేదు. తత్కారణమున కాలువ మార్గమున నౌకాసంచారము కట్టుబడి యున్నది. ఇంకను చాలకాలము వరకును వ్యవస్థయందెట్టి మార్పు నుండ నేరదు. ముఖద్వారమున నౌకలు మునిగి యుండుటయు, థెటిసు నౌక ఆక్రమించిన స్థానమునుబట్టియు నౌకాశ్రయ ద్వారమునుండి యిసుకను త్వరముగ తీయవలసిన యగత్యము సంభవించినది. అట్లు తీసివేయనిచో యిసుక దిబ్బ లేర్పడి నౌకాశ్రయము ఉపయోగింపదు.

తాము నౌకాదళ ప్రథమ ప్రభువులుగ నుండుతటిని సర్ జాను జెల్లికోగారు ఆస్టెండు జీబ్రూగ్గు యుద్ధమును నిశ్చయించిరని యిటీవలనె ప్రకటితమయ్యెను.

ఆత్మశాంతి నపేక్షించు సంజ్ఞలు.

లండను, మెయి 5:— ప్రధాన స్థానమునుండి రైటరు విలేఖకు డిట్లు తంత్రీవార్త నంపుచున్నాడు. కెమ్మెలు పశ్చిమ భాగమున నుండు ఘూని పర్వతపంక్తిని దొమ్మి యొనర్చి పట్టుకొన శత్రువులు మరల యత్నించుచున్నారు. గత రాత్రి యందు షెర్పెను బర్గు, రూజ్ పర్వతములపై చాలకాలమువరకు శత్రువులు ఫిరంగులను కాల్చిరి. లాక్లిట్టున నుండి రూజ్ పర్వత దక్షిణభాగమువరకును వ్యాప్తమై యుండిన ఆంగ్లపరాసుపంక్తిని నేటి యుదయమున వైరులు ముట్టడింప నారంభించిరి. మాయాత్మలకు శాంతి లభ్యమగు గాకయని అరగంట కాలమైన పిదప పరాసువారు సంజ్ఞల నొనర్చిరి. సమరవివరము లింకను తెలియరాలేదు.

మెసపొటేమియా

శత్రువులు విజయవంతముగ నెదిరించుట

లండను, మే 2:—పేలస్టీనునుండి అధికారులిట్లు ప్రకటించుచున్నారు. జోర్డాను తూర్పుతటమున మే 1వ తేదీని మేము యుద్ధముల నారంభించితిమి. ఎసాల్టునకు దక్షిణతటమునను, నైఋతి తటమునను పదాతిదళములు శత్రువు నెదిరించుచుండగా ఆస్ట్రేలియను ఆశ్వికదళము లాగ్రామములలో ప్రవేశించినవి. ఆప్రవేశించుటలో 33 రు జర్మను సైనికులను 317 గురు తురుష్కసైనికులను ఖైదీలనుగ పట్టుకొనినవి. ఈ యుద్ధసమయమపుడు జిస్రెడానావద్ద జోర్డను నదిని దాటుటను కనిపెట్టుచుండిన ఆశ్వికదళమొకటి యెదిరింపబడెను. రాత్రిసమయమున నదిని దాటియుండిన అశేషశత్రుసైనిక దళములచే నది తరిమివేయబడెను. ఈఫిరంగిదళమునకు సహాయ మొనరింపనెంచిన ఆశ్వికశతఘ్నిదళములు 9తుపాకులవిడువవలసినవయ్యెను. వెనుకబడిపోయిన దళమునకు తగినసహాయము వచ్చుచున్నది. యుద్ధమింకను జరుగుచున్నది. జోర్డానునకు పశ్చిమతటమున ననేక ప్రదేశములందు శత్రువు లెదిరింపగా మేము వారల తరిమివేసితిమి.

పేలస్టేనులో అరబ్బీల విజయములు.

లండను, మే 1:—కెయిరో ఏప్రిలు 28:— ఏప్రిలు 11-వ తేదీనుండియు మానుప్రదేశమందలి షిరీన్ఫు ఫెయిజలు గారి సైన్యము సాదిరేల్ హాజుస్టేషనును పట్టుకొనియున్నది. ఇది మానున కాగ్నేయముగ పదిమైళ్లదూరమునందున్నది. అచట నది వేయి రెయిలుకమ్ముల చెరచెను. ఒకసైనికదళ మంతటిని పట్టుకొనెను. వారింకను జెర్డను స్టేషను నాక్రమించుకొని రెండువందలమంది ఖైదీలను పట్టుకొనిరి. జెర్డను మానల మధ్యను మూడువేల కమ్ముల తీసివేసిరి. మానునకు దక్షిణముననుండు ప్రదేశము నాక్రమించుకొనిరి. మాను స్టేషనునుగూడ ఆక్రమించుకొనిరి. 72 రు ఖైదీలనుపట్టుకొనిరి. అయినను మరల నగరముచుట్టును ఆరెయిల్వేలచుట్టునుగల ప్రదేశమునకు బోవలసినవారైరి. మోటారు బండ్లును ఒంటెలునుగల ముట్టడిదళ మొకటి 5 రోజులలో మూడుస్టేషనులను, బండ్లసరకును, 18 కిలోమీటరుల రెయిలుమార్గమును, 20 వంతెనలను కల్వర్టులను పాడుచేసెను. మాను విడోవారాల మధ్యగల ముఖ్యప్రదేశమంతటినుండియు తురుష్కులు పూర్తిగ తరిమివేయబడిరి.

శతఘ్నులను వీడుట.

లండను, మెయి 5:—ఫిరంగులు తొమ్మిదింటిని వీడినట్టిటీవల నొకప్రకటనము (పేలెస్టీను) వివరింపబడియున్నవి. గుఱ్ఱములను సైన్యములను వెనుకకు మరల్చితి మని యీ సందర్భమున అధికారులు ప్రకటించిరి.

స్పెయిను

మిత్రమండలినౌకపై టార్పిడో వదలుట.

లండను, మెయి 5:— జర్మనీయులు తటస్థుల సముద్రములని గౌరవముంచుటలేదు. ఇందుల కిటీవల మరియొక నిదర్శనము లభ్యమయినది. పరాసువారి నౌక ఫ్రాన్సు అనునది స్పెయినుతీరమునకు 2600 గజములదూరమున నుండగ, టార్పిడో నడువబడెను. షామ్రాకు నౌకాశ్రయమును చేరి ప్రాపిన్ప నౌక మెట్ట యెక్కినది.

టర్కీ

కాంస్టాంటినోపిలులో ఆహారపదార్థములు

ఏథెన్సు, మెయి 5:— కాంస్టాంటినోపిలు నగరమున ఆహారపదార్థములు లభ్యమగుటలేదు. వ్యవస్థ చాల గంభీరముగ నున్నది. ధరలు విపరీతముగనున్నవని తెలియవచ్చినది.

స్వీడను

స్వీడనున కాహారసామగ్రి చాలకుండుట.

లండను, మే 3:— విదేశతీరములందున్న తన ఓడలలో 4 లక్షల టన్నుల ఓడలను స్వీడను మిత్రమండలి వారి కొసగి నందులకు ప్రతిఫలముగ 250000 టన్నుల ధాన్యమును, 3 లక్షల టన్నుల ఆహారపదార్థములను ఇంకమరికొన్ని ముఖ్యవస్తువులను పొందగలదని స్వీడను ఆర్థికమంత్రి చెప్పెను. నిజముగ ఆకలిచే జనులు మరణింపకుండనన్ని విధములను పాటుపడుచున్న స్వీడను దొరతనమువారు తమచేత నైనన్ని ప్రయత్నముల జేసెదరని అతడు ఊదిపలికెను.

జర్మనీ

జర్మనులు సెవాస్టోపోలు నాక్రమించుకొనుట.

లండను, మే 2:—జర్మను వాయు వార్తా ప్రకటనము. సెవాస్టోపోలు వద్ద శత్రువులు బాగుగ నిరోధించినను వారి నోడించి మేమా పట్టణము నాక్రమించు కొంటిమి.

కొత్తప్రభుత్వము నెలకొల్పుట.

అమస్టర్డము, మే 2:— బెర్లినునుండి ఇట్లుతంత్రివచ్చుచున్నది:— రయితుల ప్రతినిధులు పూర్వపు యుక్రేనియను రాడా సభను, దొరతనమును నిర్మూలించిరి. క్రొత్తదొరతనము వారు వెంటనే బ్రెస్టులిటో విస్కీ సంధిషరతులనంగీకరించిరి.

ప్రష్యా సంస్కరణము.

లండను, మే 2:— ప్రష్యను డయటుసభలో ఎన్నికపుసంస్కరణల బిల్లులో సమానస్వాతంత్ర్యముల మరల నొసగవలయునను సాంఘిక ప్రజాప్రభుత్వవాదుల ప్రతిపాదన మోడిపోయెను. అయినను పెక్కుమందికి వోట్లనిచ్చు అధికారముండవలయునని మాత్రము వారు తీర్మానించిరి. స్థితిఇంతకంటెను సులభతరము గాకున్న సభయెత్తివేయబడునని హెర్ట్లింగు ప్రభువు బెర్గుగారు పలికిరి.

జనరలు కార్నిలావుగారు.

అమస్టర్డము, మే 5:— జనరలు కార్నిలావుగారు మరణించిరను వదంతి అబద్ధమనియు, అతడు ఆరెంబర్గుమీదికి బోవుచున్నాడనియు, ఏకరాజాధిపత్యమును నెలకొల్పుటకు గాక పార్లమెంటు నాహ్వానించుటకె అతడట్లు బోవుచున్నాడనియు జర్మనుపత్రికలు వ్రాయుచున్నవి.

ఆస్ట్రియా

బొగ్గుపనివాండ్ర సమ్మెకట్టు.

జ్యూరిచ్చి, మే 3:— క్రాకోనుండి ఇట్లు తంతివచ్చుచున్నది:— డోంబ్రోవా బొగ్గుగనులందు పనివాండ్రు సమ్మెకట్టిరి. ఆస్ట్రియను లాక్రమించుకొనిననాటనుండి ఇంతయుపద్రవకరముగ వారెన్నడును సమ్మెకట్టి యుండలేదు. అది ఏప్రిలు 5-వ తేది నారంభమయ్యెను. వెంటనే నలుదెసల వ్యాపించెను. ఆస్ట్రియను అధికారులు బహుక్రూరముగ దండించుచున్నను కార్యములేకున్నది. వారిపుడు రెయిలుబళ్లమీద మనుష్యులు పోలేకుండ జేసిరి.

రష్యా

కీవు యుద్ధము.

అమస్టర్డము, మే 3:— యుక్రేనియను దొరతనమును నిర్మూలించునపుడు కీవువద్ద యుద్ధము జరిగెను.

రుష్యా; ఫిన్లండు.

స్టాకుహోము, మే 3:— "ఆఫ్టను బ్లేడెటు" పత్రిక ఇట్లు వ్రాయుచున్నది. ఫిన్లండు సరిహద్దు ప్రదేశములలో రుష్యనులు విశేషముగ సైనికుల జేర్చి పెట్టియున్నారు. అద్భుతచర్యలు జరుగునని తలంపబడుచున్నది.

సమయమునకు దగిన హెచ్చరిక

ప్రాచీనకాలమునం దెన్నడో నెలకొల్పబడి, నేటికిని హిందూసంఘమును నిలువబెట్టిన వర్ణవ్యవస్థను, ఆధునికపరిస్థితుల ననుసరించి విమర్శించుటయే గాక, హిందూదేశ మిపుడనుభవించుచున్న దుర్దశ కంతకును, బ్రాహ్మణులే కారకులని నిందించు విమర్శకులకు, బీజపూరునం దిటీవల జరిగిన నిమ్నజాత్యుద్ధరణ సభ గూర్చి ఆంగ్లో హైందవ పత్రిక యగు టైమ్సు ఆఫ్ ఇండియా పత్రిక వ్రాసిన యీ క్రింది వాక్యములు తగిన సమాధాన మొసగుచున్నవి.

"దక్షిణదేశములో, స్వల్పవేతనముల కుపాధ్యాయులు బ్రాహ్మణజాతినుండియే గదా లభించుచున్నారు. స్వల్పవేతనము నిచ్చెడి ఉపాధ్యాయవృత్తినుండి బ్రాహ్మణులు మరలక బోవుట వారి కవమానకర మేమాత్రమును గాదు. తెలివి తేటలుగల జాతి, విద్యావ్యాపనమునకై తన సౌఖ్యముల విడనాడి, సాధువృత్తి నవలంబించుటచే, వారి పలుకుబడి ఏ మాత్రము తగ్గజాలదు. బ్రాహ్మణుల బలమంతయు, యిందే గలదు. రివిన్యూశాఖలోని స్వల్ప వేతనములు బ్రాహ్మణులను మాత్రమే ఆకర్షించునని తరచుగ పలుకుచుందురు. బ్రాహ్మణుల విజయరహస్యమంతయు నొక్కవిషయమునం దిమిడియున్నది. అన్ని జాతులకన్న నీ జాతివారు కష్టసహితమును, నాడంబరరహితము నగు జీవనమార్గము నవలంబించుటయే యిందలి పరమరహస్యము. అందుచే, బ్రాహ్మణుల పాతకముల నెత్తి చూపుచున్నంత మాత్రమున నిమ్నజాతు లుద్ధరింపబడజాలవు. ప్రాచీనకాలమున, బ్రాహ్మణులు బుద్ధిపూర్వకముగ నిమ్నజాతుల నడచిపెట్టవలయు నని కుట్రల బన్నిరో లేదో జెప్పుట కిపుడు వీలు లేదు. ప్రాచీనకాలపు విషయము మన కక్కర లేదు. ప్రస్తుత సందర్భముల నాలోచింపవలయును. ప్రజా సామాన్యాభివృద్ధి, జాతివైషమ్యముల బెంచుటచే సాధ్యము గాజాలదు. అందరు బ్రాహ్మణులును రాజకీయవేషధారులు గారు. బ్రాహ్మణులలో తీవ్రరాజకీయవాదు లెటులగలరో, బ్రాహ్మణేతరులలో గూడ నటులనే గలరు. దుర్మార్గమునంతను ఒక్కజాతికే నారోపించెడి తలంపును మనములనుండి పెరికివేయుడు. ఈ తలంపెన్నడును లాభము కలిగింపనేరదు. నిమ్నజాతుల బాధ్యత నణుమాత్రమయినను తగ్గింపజాలదు. దేశీయసమస్యల నన్నిటిని వర్ణభేదము ననుసరించి వీక్షించుట వదలమేని, వర్ణభేదము రూపుమాసెడి కాలము సమీపింపనేరదు. సత్ప్రవర్తన గలవాడే జాతికి జెందినను సరియే, అతను బ్రాహ్మణుడయినను, పంచముడయినను, మహమ్మదీయుడైనను, క్రైస్తవుడయినను, దేశాభివృద్ధికిని సామ్రాజ్యాభివృద్ధికిని అవసరమగుచున్నాడు. ఇందులో ఎవరినైనను విసర్జించుటకు గాని విడనాడుటకు గాని వీలు లేదు. అభివృద్ధిజెందిన జాతులు సాధ్యమగునంతవరకు అజ్ఞానమం దున్న సోదరులను కూడ గట్టికొని పోవలయును. తమకొరకుఉన్నతజాతులు కష్టపడుచున్నవని, నిమ్నజాతులు దలచునటుల జేయవలయును. ప్రభుత్వమువారు దేశము నెదుట నుంచిన బాధ్యతగల ప్రభుత్వస్థాపనాశయసాఫల్యమునకై, అన్నిజాతులవారును సోదరభావముతో కృషిసల్పుటయే, బ్రిటీషు పరిపాలనముయొక్క ముఖ్యబల మని ఎల్లరును గ్రహింపవలయును."

పై హితవాక్యములను మనసునం దిడుకొని కృషిసలుపుచో, జాతివైషమ్యములు నామమాత్రావశిష్టము లగుట నిశ్చయము.

అఖిలభారతీయ జాతీయ సభాసంఘము:

బొంబాయిలో జరిగిన కాంగ్రెసు సంఘసభలో ఆంధ్రదేశమున కంతకును కాంగ్రెసు సభవారిచే ప్రసాదింపబడిన రాష్ట్రీయ సంఘము సంరక్షింపబడినదని తెలుపుటకు సంతసింపుచున్నారము. బొంబయిసభకు వెడలిన ఆంధ్రప్రతినిధులు ఆంధ్రుల స్వత్వముల కాపాడినందుల కభివందనీయులు. వార్థక్యములో, ఆంధ్రభీష్ము లగు న్యాపతి సుబ్బారావు పంతులు గారు శరీరసౌఖ్యమును పాటింపక, బొంబయికి వెడలి ఆంధ్రుల పురోభివృద్ధికై కృషిసల్పుట కమంగడు ప్రశంసనీయము. ఆంధ్రులస్వత్వముల కాపాడుటకు తోడ్పడిన మహారాష్ట్ర ప్రతినిధు లందరును, ఆంధ్రుల శాశ్వతకృతజ్ఞతకు బాత్రులనుటకు సందియము లేదు. ఢిల్లీ తీర్మానముల గూర్చి కాంగ్రెసు సంఘము వారు గావించిన తీర్మానము సమంజసముగనుండి ప్రజాభిప్రాయమును దెలుపుచున్నది. ప్రజలలో నూతనోత్సాహమును కలిగించి, సంగ్రామావేశమును పురికొల్పుటకు, స్వాతంత్ర్యప్రదాన మధికముగ తోడ్పడు నని కాంగ్రెసుసంఘమే తీర్మానించెను. ఈ విషయమై సంశయ మేమాత్ర ముండ నవసరము లేదు. స్వాతంత్ర్యానుభవము, స్వాతంత్ర్యరక్షణముకొరకై ప్రాణముల నర్పించుటకు ప్రజల నావేశపరులను జేయగలుగుట నిశ్చయము. ఈసత్యము ఐర్లెండువిషయమై గుర్తింపబడినది. హిందూదేశము విషయమైకూడ గుర్తింపబడునుగాక యని గోరుచున్నారము. ఆంధ్రులు దేశబాధ్యతల నధికముగ భరించుటకు ప్రయత్నించుచున్నారు. కాని, ఆంధ్రదేశీయు లింకను తమ ప్రయత్నముల నతిశయింపజేసి కృషిసలిపిన గాని, వారి ఆశయములు ఫలవంతములై ప్రతిష్ఠ స్థిరపడనేరదు.

లోకమాన్యతిలకు: ఆంధ్రలోకసంచారము.

4 వ తేది పత్రికలో చతుర్వేదుల వేంకటకృష్ణయ్యగారు, ఆంధ్రదేశ మాహ్వాన మంపినచో లోకమాన్యుడా ప్రాంతములకు బయలు వెడలవచ్చు నని లోకమాన్యుని ప్రియశిష్యులు తమకు దెలిపి నటుల, వ్రాసియుండిరి. ఆంధ్రదేశమునం దన్నిభాగముల వారును ఈ సమయమున లోకమాన్యుని కాహ్వానమంపి, కృతార్థు లయ్యెదరు గాక యని గోరుచున్నారము.

అఖిలభారత కాంగ్రెసుసంఘసభ.

ఆంధ్రమహాజనుల తంతివార్తలు.

ఈక్రింది తంతివార్త అఖిలభారత కాంగ్రెసు సంఘ కార్యదర్శికి పంపబడినది:—

చెన్నపురి కాంగ్రెసు సంఘమువారి యుత్తరమును గూర్చి యోచించునప్పుడు కలకత్తా కాంగ్రెసు మహాసభవారి తీర్మానము విశదముంచవలయు నని అఖిలభారత కాంగ్రెసు సంఘమువారిని విజయనగరముపౌరు ప్రార్థించుచు, బళ్లారి, చిత్తూరు, అనంతపూరు మండలములను ఆంధ్రకాంగ్రెసు సంఘమునుండి భేదించుటకు కేశవపిళ్లెగారు ప్రయత్నించుచుండుటను తీవ్రముగా ఖండించుచు, ముందుకష్టము లేమియు కలుగకుండునట్లు కేశవపిళ్లెగారి సూచనలను త్రోసివేయవలె నని కోరుచున్నారు.

కనిస్టేబును ఎదుర్కొనుట:— కోయంబత్తూరులో శెడంబంపేట నివాసస్థులగు శెట్లలో గొందరు జూదగాండ్రని పేరు పడిరి. ఒకదినమున పోలీసు కనిస్టేబొకడు వారినందరిని పట్టుకొని కేసుచేసెను, మిగిలిన శెట్లు అందరు ఏకీభవించి వానిని పట్టుకొని చావగొట్టి విడచిరి. కనిస్టేబు శెట్లనందరిని కలిపి కేసుచేసెను. సబ్ డివిజనలు మేజస్ట్రేటుగారు నేరస్థుల కందఱకు అపరాధములు విధించిరి.

యుద్ధసభలు.

బీహారు, బాంకిపూరు మేయి 4:— బీహారురాష్ట్ర యుద్ధసభ ఈ నెల 4 వ తేదీని బాంకిపూరు గవర్నమెంటు హాలులో సమావేశమైనది. సభ ఉద్దేశములను ఎన్నికొనుచు లెఫ్టినెంటు గవర్నరుగారు ఉపన్యసించిరి. చంచలములేని రాజభక్తితో తమ సర్వమును చక్రవర్తిగారి యాధీనము చేయుట గూర్చి మొదటి తీర్మానము తీర్మానించబడెను. హుస్సేన్ ఇమామ్ గారు రాష్ట్రీయ కమిటీవారిని నియమించి వారికి ఢిల్లీతీర్మానములను తెలుపరుపవలసినదని ఉపపాదించిరి. హిందూదేశ యుద్ధమునందు జయము పొందుటగూర్చి ఒట్టికొనుచు అలి ఇమామ్ గారు మూడవతీర్మానమును ఉపపాదించిరి. బామ్రా రాజుగారు యుద్ధనిధికి 20 వేలరూపాయల నొసగిరని లెఫ్టినెంటు గవర్నరుగారు సభలో వెల్లడిచేసినపిమ్మట సభముగిసినది.

పంజాబు యుద్ధసభ.

లాహోరు, మేయి 5:— విశ్వవిద్యాలయ మందిరములో బహిరంగసభ జరిగెను. లెఫ్టినెంటు గవర్నరుగారు అగ్రాసనాధిపత్యము వహించిరి. మందిరము నిండను క్రిక్కిరిసి జనముండిరి. డివిజనుల కమిషనర్లును, రాష్ట్రీయ శాసన నిర్మాణసభాసభ్యులును, రాష్ట్రీయసంఘ ప్రాతినిధ్యులు మున్నగువారుకూడ సభయందుండిరి. మిత్రమండలివారి ప్రస్తుతావస్థ చెప్పుచు గవర్నరుగారు ఉపన్యసించుటకు మొదలిడిరి. తూర్పునకు వచ్చుమార్గము తెరచియున్నది. మనము సిద్ధముగ నుండవలయును. నేను మిమ్ముకు భయపెట్టువాడను కాను. ఉన్నది లేనిది కల్పించి చెప్పలేదు. కాని అపాయము ఉన్నది. సమయమునకు తోడ్పడవలెను. పూర్వకాలమునందు తైమూరు, నాదర్షా మున్నగువారి దండయాత్రలు జ్ఞప్తికి దెచ్చుకొమనిరి. జర్మనులు బెల్జియమువారిని పెట్టిన ఇబ్బందులే జర్మనీవారు హిందూదేశమునకు వచ్చినయెడల హిందువులకుగూడ కలుగజేయబడును. హిందూదేశమును, పంజాబును అపాయమునుండి తప్పింపబడుటకు యీ సభ గావింపబడినది. 1918 సం॥ ఏప్రిలు 1 వ తేదీతో ప్రారంభించిన సంవత్సరమందు 2 లక్షల మంది రిక్రూట్లు కావలయును. తమ శక్త్యనుసారము రాజభక్తితో తమవిధిని నెరవేర్చుటకు తీర్మానమును రాజా నరేంద్రనాథుగారు ఉపపాదించిరి. మైజర్ మహమ్మదు మహాఫిల్ సర్దార్ నిహాల్ సింగు గారు తీర్మానమును బలపఱచిరి. మాలిక్ రహీమ్ బుక్షు, సర్దార్ అబ్దుల్ హామీదఖాన్, కపూర్తల, డాక్టరు ఇక్బాల్ గార్లు తీర్మానమును తీర్మానించిరి.

మధ్యరాష్ట్ర యుద్ధసభ.

నాగపూరు, మేయి 8:— మధ్యరాష్ట్రముల యొక్కయు, బేరార్ యొక్కయు ప్రతినిధులీ దినముదయమున సభాభవనము సమావేశమైరి. గౌ॥ సర్ రాబర్టుసన్ గారు అగ్రాసనాధిపత్యము వహించిరి. ఢిల్లీతీర్మానములు తిరిగి తీర్మానింపబడినవి. రాజభక్తితో సంతోషముగ మరతులులేక మనకు విధియగు కృత్యమును మనము నెరవేర్చుటకు సంసిద్ధులమై యుండవలెనని తీర్మానమును గౌ॥ సర్ గంగాధర చిట్నవిస్ గారు ఉపపాదించిరి. ఈ రాష్ట్రము రాబడి మున్నగునవి యన్నియు రాజ్యము అధీనము చేయవలయునని దాదాభాయిగారు రెండవ తీర్మానము ఉపపాదించిరి. డిక్టు నవాబు ఆలిముల్లాఖాన్ మధోల్కారు, మాలక్ గార్లు తీర్మానములను బలపరచుచు ఉపన్యసించిరి. మనస్ఫూర్తి ఏకీభవించి పనిచేయవలయునని సభ ముగియుటకు పూర్వము అధ్యక్షులు నుడివిరి.

నగలను కట్టెలగుట్టలో పారవేయుట:— తిరునల్వేలికి 5, 6 మైళ్ల దూరమం దున్న శేరలాయూర్ కొగ్గమాను గ్రామములో కొన్నిమాసముల క్రితము బందిపోటు జరిగినది. 20 మంది దొంగలు కాగడాలువేసికొని గ్రామమంతటను ధనికుడగు ఒకని ఇంటప్రవేసించి ఇంటియజమానుని బాధించిపిమ్మట వాని భార్య గదిలో ప్రవేసించి నగల నన్నిటిని ఇమ్మని నిర్బంధపరచిరి. అప్పటిమట్టు కామె మెడను చేతులను సవరించుకొని వారు మరియొక గదిలోకి బోయినపు డామె తన నగల నన్నిటిని కట్టెలగుట్టమీదకు విసరివేసి తిరుగవారు వచ్చినప్పుడు గత సాయంకాలము నగలన్నిటిని ఇంటిపొరుగమ్మకు ఎరవు ఇచ్చినట్లామె వారితో జెప్పినది. ఇంతలో నామెభర్త బయటకు దప్పించుకుబోయి గ్రామస్తులను చేరదీసి తన ఇంటికి తోడ్కొని వచ్చెను. గ్రామస్తులు బందిపోటుగాండ్రపై రాళ్లవర్షము గురిపించిరి. వారుకూడ ఇద్దఱుముగ్గురు గ్రామస్తులను పట్టుకొని మిక్కిలి బాధించిరి. పోలీసువారు భోగట్టాలుచేసి దొంగలను పట్టుకొని కేసుచేసిరి.

ఐరోపా మహాసంగ్రామము

(రైటరు ఏజన్సీ.)

గ్రేటుబ్రిటను

ఈజిప్టు యుద్ధవిరాళము.

లండను, మే 3:—యుద్ధవ్యయమునకు వెంటనే 30 లక్షల పౌనుల నొసగుటకును క్రొత్తబడ్జెటులో మరి 5 లక్షల పౌనుల విరాళము నొసగుటకును ఈజిప్టు ఏర్పాటు చేయగా దొరతనమువారు కృతజ్ఞతాపూర్వకముగ నంగీకరించిరి.

అద్భుతపరాక్రమము.

లండను, మే 3:— క్రొత్తగా అయిదు విక్టోరియా క్రాసు బహుమతు లొసగబడినవి. బహుమతి నొందిన వార లత్యద్భుతము లగు అమానుష కార్యముల నిర్వహించిరి. బహుమతుల బడసిన అయిదుగురిలో ముగ్గురు మరణించిరి. వారిలో సెకండు లెఫ్టినెంటు బి. ఎం. కనిడీగారు స్వంతదళమును నడుపుకొనుచు మరణమును లక్ష్యముచేయక శత్రుపటాలమంతటి నిలువరించి అమితసహాయము నొనరించి తుదకు మరణించిరి. సాధారణపు సైనికుడు హెచ్. జి. క్లంసైను గారికి సిక్రియెటిటిలో నొక బహుమతి యొసగబడెను. అతడు శత్రువు లియపాగులనుండి బాంబుల నుపయోగించుచుండినను వారి కపరిమితనష్టముల గలిగించి క్షేమముగ నిలువరించుచు మరణించెను.

నావికాధికారుల బహుమతి.

లండను, మే 4:— నావికాధికారు లిట్లు ప్రకటించుచున్నారు:— నావికాసేవయం దుపయోగింప బడిన అన్నివిధములకు వారికి "చేవ్రానను" బహుమతు లొసగబడును. 1914 వ సంవత్సరములో నీ సేవయందు చేరిన స్త్రీలకును ఈ బహుమతి యొసగబడును. తరువాతవా రొనరించిన సేవకు సంవత్సరమున కొకటి చొప్పున బహుమతు లొసగబడును. వలసదేశపు నావికులకును ఈబహుమతి యొసగబడుట కవకాశము గలదు.

ఉరలగడ్డల సేద్యము.

లండను, మే 4 :—వార్తాసంఘమువా రిట్లు తెలియ బరచుచున్నారు. 1918 వ సంవత్సరమున గ్రేటుబ్రిటనులో 9 లక్షల ఎకరముల విస్తీర్ణముగల ప్రదేశమున ఉరలగడ్డల సేద్యము చేయబడునని మదింపు వేయబడినది. 1917 వ సంవత్సరము కంటె ఈ సంవత్సరము నూటికి 25 చొప్పున సేద్యపు భూమి విస్తీర్ణత హెచ్చింపబడెను.

నూతన నిషేధకప్రదేశము.

లండను, మే 4 :— ఆర్చిబాల్డుహార్డుగారు "డెయిలీ టెలిగ్రాఫు" పత్రికకిట్లు వ్రాయుచున్నారు. ఉత్తరసముద్రమున నపాయకరముగుటను ప్రయాణము చేయకలదని నిషేధింపబడిన ప్రదేశమునందు మే 15 వ తేదీ నుండియూ ఓడలనడపకూడదు. అది నార్వేస్కాట్టులందుల మధ్యనుండి ఏప్పడినివికి ఉత్తర మహాసముద్రములోనికి బోయెను. దాని విరివి మొత్తము 1,21,000 చదరపుమైళ్లు. ఇంతటి అపాయకరప్రదేశ మింతవర కెన్నడును ఏర్పరుపబడలేదు. డోవరుజలసంధి వద్ద నెట్టియేర్పాటుల గావించిరో ఉత్తర సముద్రమునను అట్టియేర్పాటులనే గావింపవలయు ననియూ, జర్మనులు జలాంతర్గామియుద్ధనౌకల నిర్మించుచుండ నావికాధికారులు క్రొత్తఓడల నెదుర్కొనుట కిట్టి యుపాయములనే పన్నవలయునని వారు తలచుచున్నారు.

మిత్రమండలి వైమానికప్రచలనము

లండను, మే 3:—హేగున్యూసు పత్రిక ఇట్లు చెప్పుచున్నది.—జర్మను రణరంగమునకు కంకరరాళ్లను సున్నమును తీసికొనిపోవుచుండిన బెల్జియను పడవలు 28 టిని మిత్రమండలి వైమానికులు నేలగూల్చిరి. అవి ప్రతిదినమును క్రొత్తవానిని ధ్వంసము చేయుచున్నవి. నామూరువద్ద నున్న లక్సెంబర్గు వంతెనవద్ద వారు రెండుపయ్యెరుల ధ్వంసముచేసిరి. రోడ్డులన్నియు విశేషముగ ఖండింపబడినవి వాని మరల బాగుచేయుట జర్మనులకు చాలకష్టముగ నున్నది.

ఒక హెచ్చరిక.

లండను, మెయి 3:— సర్ విల్లియము రాబర్ట్సను సేనాని యొసగిన హెచ్చరిక సకాలమని లండను కేరులలో వదంతి కలదు. జర్మని వారిని ముట్టడించి, ఆ ముట్టడియందు సంపూర్ణమగు విజయమును పొందినగాని సంగర మంతము గాదని అమెరికా వారి విశ్వాసము. ఇందులకై వారు విరివిగ యత్నముల నొనర్చుచున్నారు. తత్కారణముననె అమెరికా సేన లింతవరకును సంగ్రామమున బలమగు రీతిని సంచరింపలేదని పలువు రభిప్రాయపడుచున్నారు.

అపక్వపుప్రత్తి.

లండను, మే 1:— అపక్వపుప్రత్తిని కొనువారుగాని అమ్మువారుగాని తమ వ్యవహారమును లివరుపూలు కాటను ఎక్ఛేంజి కంపెనీవారి ముఖ్య నిర్ణయాధికార సంఘమువారికి తెలుపవలయునని వర్తకసంఘము వారు ప్రచురించిరి.

బ్రిటిషుదీవులు; సారాయివర్తకము.

లండను, మే 3:—"డెయిలీ క్రానికిలు" పత్రిక ఇట్లు వ్రాయుచున్నది—సారాయి వర్తకమును దొరతనమువారు తీసికొనిన ఆర్థికస్థితి యెట్లు మారునో ఆలోచింప వలసినదని నియమింపబడిన మూడు సంఘముల నివేదనలును నేడు ప్రకటింపబడును. ఇంగ్లండు వేల్సులసంఘము నందలి సభ్యులందరేకాభిప్రాయ మొసగిరి. ఐర్లండు స్కాట్లండు సంఘములు మాత్ర మట్లు చేయలేదు. ఇంగ్లండు వేల్సులందు సారాయిలను చేయుకొట్లను, లైసెన్సుఇండ్లను తీసికొనిన దొరతనము వారికి 80,40 కోట్ల పౌనుల రాబడి రాగలదని మదింపు వేయబడినది.

ప్రభుత్వమువారు తీసికొనుట.

లండను, మే 3:— సారాయిల వర్తకమును ప్రభుత్వము తీసికొనుటను గూర్చి ఆంగ్ల, స్కాచ్చి, ఐరిషుసంఘములు తమనివేదికల నంపిరి. సారాయిలను కొనుక్కొనుటను గూర్చి మూడు సంఘములును స్పష్టముగ చెప్పుచున్నవి. వాటిని స్వాధీనము చేసికొనుటకు 40,50కోట్ల పౌనుల వ్యయము కాగలదు. యుద్ధాత్పూర్వపు లాభములను,ధరలనుబట్టియే కొనవలసినదని అన్ని సంఘములును తెలుపుచున్నవి. అన్ని సంఘమువారును ఎగుమతుల స్వాధీనము చేసికొనవలయుననుచున్నారు. వానితో సంబంధించిన వ్యాపారములను హోటెళ్లను, క్లబ్బులను, రెయిల్వే రిఫ్రెషుమెంటు రూములను' నాటకశాలలను, బాటసారుల ఓడలును, తిండి బడ్డీలను ఈ మొదలగువానితొలగింప వలయునని అన్ని సంఘములవారును చెప్పుచున్నారు.

ప్రధాని సందర్శనము.

లండను, మే 5:— రైటరుగారు లాయడు జార్జి గారిని సందర్శించి సైన్యములనుగూర్చి వారి యభిప్రాయమును గోరగా వారిట్లుచెప్పిరి:— నేను జనరలుఫాషు, హేగు, పిటేయిను, పెర్షిను, బింగు, రావిన్సను మొదలగు ఉన్నతాధికారుల జూచితిని. వారందఱును చాలనమ్మకమును గలిగియున్నారు. ఇది వరకారువారములనుండియు యుద్ధపంక్తియం దతిభయంకరముగ పోరుసలుపుచుండిన దళాధికారులను సైనికులనుజూచితిని. వారినమ్మకమును చాల ఆశ్చర్యకరముగ నున్నది. వారిలో శాంతివాదులుగాని, మంజేమిరో ముప్పురాగలదను వారుగాని లేరు. ఇంగ్లండులో కొన్నితావులందు తామోడిపోయినటుల భావించి, యుద్ధవ్యవహారములు తెలియనివారెవరో కల్పనకథల నెట్లు వ్యాపింపజేయుచున్నారో వారికిందుకయు బోధపడకున్నది. వారడుగు ప్రశ్నలలో ముఖ్యమైన దొకటిగలదు. ఈవదంతి కెవరు నిందింప బడకలసియున్నారు. మొదటికొలది దినములందుతప్ప ఆదినములలో గలిగిన పరాజయమును వారొప్పుకొనుచునే యున్నారు. తక్కిన రోజులలో తాము పరిపూర్ణ విజయ మొందుచున్నారనియూ, శత్రువుల కపరిమిత నష్టముల గలిగించుచున్నారనియు వారు విశ్వసించుచున్నారు. "శత్రువులు కొంతభూమి నాక్రమించుకొనిన వారపరిమితనష్టము నొందిననే యట్లుచేయ గలిగిరని సైన్యాధిపతులు చెప్పుచున్నారు. ఈ యుద్ధములలో మీ రసంఖ్యాకుల గోల్పోవ సిద్ధముగనున్న మీరుతప్పక కొంతభూమి నాక్రమించు కొనగలుగుదురు. అయినను జను లీకొలదిలాభముల కపారనష్టముల భరించుచున్నారు. వారి నష్టములు నిరంతర మభివృద్ధి నొందుచున్నవి. అన్నిసేనాను లనుచున్నారు. ఈ యుద్ధముల నేల యారంభించితిమని జర్మను లికముందు మిక్కిలి విచారపడకుండుట తప్పదని వా రనుచున్నారు. బ్రిటిషు ఫరాసు సైన్యములందలి ఉన్నతాధికారులు మొదటిసైనికులవరకు నిట్టి యభిప్రాయమునే గలిగియున్నారు. అమెరికాదళములను గూర్చి ప్రశ్నింపగా ప్రధానిగారిట్లనిరి. అనేకమంది అప్పుడే ఇక్కడికి వచ్చియున్నారు. మే నెలలో నింకచాలమందిరాగలరు. వారు యుద్ధ మొనరించుచుండగా జూచిన ఫరాసు సైనికులువారు మంచియుద్ధవశులరనియు, అమిత పరాక్రమవంతులనియు ధైర్యవంతులనియు చెప్పుచున్నారు. మిత్రమండలివారికి జర్మను లధమపక్షము రెండు మహోపకారముల నైన జేసిరి. అమెరికాదళము ఇచ్చటికి వచ్చుటకువారు వారికి చాలప్రోత్సాహ మొసగిరి. సైనికాధిపత్య కేంద్రీకరణమును తుదకునిశ్చితము చేసిరి. ఫరాసు బ్రిటిషు సైనికు లత్యంతస్నేహభావముతో పోరాడుచున్నారు అందొకొక్కరు ఇతరలగుణములను బాగుగ గ్రహించిరి. రణరంగమునందు సైన్యములనుండి ఇంటికి నే నీసందేశమును దెచ్చుచున్నాను. "మేముహాయిగనున్నాము మీరుత్సాహము గలిగి యుండుడు."

ఐర్లండు; హోమురూలు.

లండను, మే 2:— బ్రిటనులో నివసించుచున్న ఐరిషుప్రజలలో 60 వేల మందికంటె నెక్కుడు మంది ఐర్లండునకు వెంటనే స్వపరిపాలన మొసగవలసిన దని గోరుచు బాసిన విజ్ఞప్తికి ప్రత్యుత్తర మొసగుచు లాయడుజార్జిగా రిట్లు చెప్పిరి.— ఈ పురాతనపు వివాదసమస్యగ శాంతవంతముగ పరిష్కరింపవలయునని నేను విశేషముగ గోరుచున్నాను. ఇంతకంటె నా కింకొక యంశముమీద నెక్కుడుఅభిమానము లేదు. ఈ యంశమును తర్కించుట మొదటనే కష్టముగ నుండెను. అట్టివిషయములో ఇదివరలో నందఱు హోమురూలరులును బ్రిటిషు పార్లమెంటు యాజమాన్యమునంగీకరించి యుండగా నిటీవల కొంతమంది జాతీయవాదులును, మతగురువులును సినుఫీయినరులతో గలసి, నిర్బంధ సైనిక సేవతో నీయబడు హోమురూలు వలదనుచు, పార్లమెంటు అధికారమునే తిరస్కరింపజూచుటవలన పూర్వకష్టములు తగ్గలేదు సరియేకదా మరింత కష్టతరములైనవి

కెనడా

కెనడా; యుద్ధము.

అట్టవా, మే 4:— గత కొలదిదినములందును క్విబెక్కువార్తాపత్రికలధ్వని మారినటులున్నది. రాష్ట్రీయుసందర్భనును నిర్బంధసైనిక సేవ కంగీకరించుచున్నా రని అవి వ్రాయుచున్నవి. వాటికంటెను ప్రజలమందిరము నెక్కుడు ఉత్సాహము కన్పించుచున్నది. రణరంగమునందలి దళముల నెల్లప్పుడును పరిపూర్ణస్థితి నుంచవలెనను దొరతనమువారి అవలంబనము ప్రజలవైఖరిని విశేషముగ మార్చెను. నిర్బంధసేవకు ప్రబలవిరోధియు, మంచిపలుకుబడిగలవాడు నగు మా॥ లీమియర్గారిట్లు చెప్పిరి.—ప్రజల మందిరమున కీకొద్దివిషయమును తెలియజేయవలసిన దని క్విబెక్కుపురపు రాయలు వైమానిక దళ సంఘాధ్యక్షుడు తనకు వ్రాసెను. "రాయలు వైమానికదళమున జేరగోరుచు క్విబెక్కునుండియు గ్రామములనుండియు వేలకొలది దరఖాస్తులు వచ్చుచున్నవని తెలిసికొని దేశమెంతేనియు సంతస మొందగలదు. అన్నియు మంచి కుటుంబములందలి విద్యార్థులగు యువకులనుండి వచ్చుచున్నవి.

కెనడా క్రొత్తపన్నులు.

అట్టవా మే 2:—ఆర్థికమంత్రి మెక్లీనుగారు క్రొత్త పన్నులగూర్చి ఇట్లు చెప్పిరి.—కాఫీ, సిగరెట్లు, చుట్టలు, పొగాకు వీటిమీద నిదివరకు వేయబడిన పన్నులు హెచ్చింపబడును. ప్రస్తుత ముచితముగ పన్నేమియూ లేకనే యమ్మబడుచున్న తేయాకుమీద పౌనుకు 5-పెన్సుల చొప్పున పన్ను వేయబడును.

స్త్రీలు వోట్లు నొసగుట.

శాసన మామోదింపబడుట.

లండను, మెయి 5:—స్త్రీలకు వోటుల నొసగు స్వాతంత్ర్యమును ప్రసాదించు శాసనము సెనెటు సభ యందు మూడవసారి యామోదింపబడినది. స్త్రీలు 30 వ యేట వోట్లు నొసగు నధికారమును పొందవలయునని యొక సవరణ ముపపాదింపబడెను. సవరణము నిరాకరింపబడెను.

3-వ మలబారు మండలసభ

—:o:—

తలిచ్చేరి, మే 6:— నేటియుదయము ఇచ్చట ప్రారంభింపబడిన 3-వ మలబారు మండలసభ కధ్యక్షత వహించిన గౌ॥ మీర్ అసనాలీఖాన్ బహద్దరుగారి యుపన్యాసమునుండి ఈక్రింది ముఖ్యవిషయములు ప్రకటితములు:— విచిత్రారామములతోను చక్కని యుద్యానవనములతోను మనోహరముగానుండి నారికేళవృక్షములతో శోభించుచు ఏకభాష, ఏకసాంప్రదాయ, ఏకనాగరికతల గలిగి విశేషజనసంఖ్యగలిగిన (రాజధానిలో జనసంఖ్యయందు మొదటికి) రమ్యమగు ఈ మలబారు మండలము ఒక చిన్న రాజ్యముగానుండదగినది. ఎప్పుడును తరితప్పక బాగుగా వర్షించు వర్షముల వలన మలబారున క్షామమనునదియే యుండదు. ప్రజలలో ముప్పాతిక మంది వ్యవసాయవృత్తిని జీవించుచున్నను, ఇంక ననేకులు ముఖ్యముగా మాపిల్లాలు ఇతర వృత్తులను జీవనముల సల్పుచున్నారు. తేయాకు, కాఫీ, రబ్బరు, ఏలగచెట్ల తోటలును, మిరియము మున్నగునవియు ఫలసాయములలో ముఖ్యములు. విశాలమగు సముద్రతీరము విదేశ వ్యాపారమున కనుగుణ్యముగానున్నది. ఈ తీరమునుండి మధ్యధరా సముద్రతీరమునకు పూర్వకాలమున విశేషమగు వ్యాపారము జరుగుచుండెడిది. విద్యావిషయమున మలబారు అభివృద్ధినొందినది. ఈ మండలమున నూటికి 11 మంది విద్యనభ్యసించిరి. వెయ్యికి 7గురు ఆంగ్లవిద్య నభ్యసించిరి. స్త్రీవిద్యావిషయమునను మీ మండలము ప్రధానగణ్య మగుచున్నది. 2620 మంది స్త్రీలు ఆంగ్ల విద్య నేర్చుకొని రనుటయే దీనికి నిదర్శనము. మీ మండలపుక్షాత్ర వంతుల ప్రతాపశౌర్యము లింకను జీవించియే యున్నవి. నాయరుజాతినుండి యనేకులు సేనయందు జేరిరి. నాయరు పటాలము నాయరు దళము మీ క్షాత్రతక్తికి నిదర్శనములు. ఈ విషయమునందును ఇట్టి యితరవిషయములందును మళయాళీజనులు ప్రశంసల నందియున్నారు.

నేను రాజప్రతినిధిగారి యుద్ధ సమావేశమునుండి వచ్చుచున్నాను గనుక సామ్రాజ్యమున కింకను అధిక సేవజేయ వలసిన యావసరమును మీ కెరిగింపక పోయినచో విధ్యుక్తధర్మమును నిర్వర్తించిన వాడను కాజాలను. శాంతికాలమునందు హిందూదేశము ఇచ్చినమాటను యుద్ధసమయమునను గూడ నిలిపియుంచి దాని కనుగుణ్యముగా ప్రవర్తింపవలెనని షెమ్సుఫర్డ ప్రభువుగారు చెప్పియుండిరి. రానున్న సంస్కరణములను గూర్చి ప్రభువుగారు నుడువుచు మహాకష్టములు సంప్రాప్తమగు చుండగా, చిన్న చిన్న స్పర్థల కవకాశము లేదనియు, హిందూదేశ రాజకీయ సంస్థల నభివృద్ధి పరచుటను గూర్చిన మనవాంఛల సాఫల్యమునకు ముందు లోకస్వాతంత్ర్య సంస్థాపనమునకు బూనుకొనవల ననియు చెప్పిరి. సామ్రాజ్యపు అవసరము భరతవర్షపు అవకాశమని సార్వభౌముని సందేశమున జెప్పబడినది. సార్వభౌముని సందేశమునకు, ప్రధానమంత్రి తంత్రీవార్తకును, అనుగుణ్యముగా ఐచ్ఛిక విధానమున అధికసంఖ్యాకులగు సైనికులను గూర్చుటకును, భారతీయ సైనికులకు ఎక్కువ కమీషనుల నిచ్చుటకును, భారతీయ సైనికుల జీతమెక్కువ చేయుటకును యుద్ధసమావేశము నందు తీర్మానించిరి. యుద్ధనిర్వాహణమున కనుగుణ్యముగా వస్తుసంపదను భరించుటను గూర్చి అన్ని విషయములందును మితవ్యయమును బాటించుటకును, ముఖ్యములు కాని కట్టడములను విచారించి, వాని ముఖ్యాముఖ్యములను యోచించి నిర్ణయించుటకును, స్థానిక వస్తువుల నుపయోగించి అనవసర వ్యాపారమును తగ్గించుటకును, అవసరమగు వ్యాపారమునదప్ప ఇతర విషయములందున్రైలు వ్యాపారమును తగ్గించుటకును, రైలుపేలపై యొత్తిడినితీసివేయుటకు నదీనావలను నిర్మించి నదీవ్యాపారమును వృద్ధిపఱచుటకును ; రాష్ట్రములందు యుద్ధోపకరణములను ఆహార వస్తువులను వృద్ధిపఱచుటకు రాష్ట్రీయోపసంఘముల నేర్పఱచుటకును, యుద్ధసామగ్రి వినియోగమును వివిధరాష్ట్రములందు తగ్గించుటకును, వస్తుధరలు ఎచ్చటను పెరుగకుండను, మారకుండ నుండున ట్లేర్పఱచుటకును యుద్ధ సమావేశమువారు శిఫార్సుచేసిరి. ఇది అతి సంక్షోభకాలము. మనభావిశాంతిస్థితికి భంగకారియను ఏకశత్రువు నెదుర్కొనుటకు సిద్ధపడవలసి యున్నది. భారతీయు లందఱును ఏకభావమున సార్వభౌముని ననుసరించుచు సార్థత్యాగముతోను ప్రభుభక్తితోను తమ ధర్మమును నిర్వర్తించవలెను.

సామ్రాజ్యస్థితికి భయోత్పాతము గలిగించు ఏకశత్రువు నెదుట మనము మన రాజకీయాభిప్రాయభేదములను మఱచి మన బుద్ధిబలమును వస్తుబలమును కేంద్రీకరించి మిత్రమండలివారు సల్పుచున్న మానవస్వాతంత్ర్య సంరక్షణమున శత్రువుతో బోరవలసిన యావసరము వచ్చినది. మాటలవలన గాక కార్యముల మూలమున బ్రిటిషు సార్వభౌమునియెడ భక్తిని ప్రకటించు అవసరము కలిగినది. మనయెడ సానుభూతి తక్కువగల వారని, ఆంగ్లోఇండియనులు అధికారవర్గ ప్రభుత్వమును మనము దూషించుచుండగ, మనము రాజభక్తి తక్కువగలవారమని వారనుట తప్పా? ఇప్పుడు పాలకపాలితులకు అధికతరాన్యోన్యమును విశ్వాసమును, భక్తియునుండి ఒకరినొకరు ఆక్షేపించుచు పక్షభేదములను రగుల్కొల్పక ఐక్యభావమున ప్రవర్తించుట యావసరము. మనవిపరీతాందోళనవలన ప్రభుత్వమువారికి కష్టము గలిగింపకుండ, మనము తీవ్ర రాజకీయాందోళనమును కట్టిపెట్టవలయును. అసమయవర్షమువలె అసమయ రాజకీయాందోళనము ప్రమాదహేతువగును. ఈ సంవత్సరసభయందును మనము సాధ్యమైనంతవరకు స్పర్థవిషయము లగు సమస్యలను చర్చింపక యావలనుంచి యుద్ధసంబంధములగు తీర్మానములను, ప్రధానమంత్రి సందేశమును గూర్చిన తీర్మానములను, హిందూదేశ ప్రభుత్వమువారి ఇతరోద్యమములను గూర్చియు చర్చించుట మంచిది. మీ జిల్లా యుద్ధనిధులకును యుద్ధఋణమునకును ధనమునొసగుట యావసరము. ఇట్లే అన్ని జిల్లాలును ధనము నొసగుచున్నచో యుద్ధఋణ విషయమున మనరాజధాని వెనుకబడియుండ జాలదు.

మీ జిల్లాకు అర్హమైనంతమంది సేవయందు జేరుటయు అవసరము. విద్యావంతులగువారు నిజమగు యుద్ధవార్తలను దెలిపి ప్రజలయందు భయమును సంక్షోభమును గలుగకుండ చేయుటయు అవసరము. పట్టుదలతో సక్రమవిధానమున ప్రయత్నించినచో సద్బలములను బడయగలము......మీరు తాలూకా మహాసభలను, డివిజనలు మహాసభలను జరిపి అందు మాతృభాషలో విషయములను చర్చించుచుండునట్లు చేయవలయును. మండల మహాసభయందైనను కార్యక్రమ మంతయు ముప్పాతికా మువ్వీసము మాతృభాషయందే జరుపవలెను. ఈ సభలయందు మీరు కాంగ్రెసు మామూలును అనుసరించవలసిన అవసరము లేదు. యుద్ధవిషయమునకు వెనుక రానున్న రాజకీయ సంస్కరణల విషయమే ద్వితీయగణ్యమగువిషయము. బాధ్యతాయుతమగుప్రభుత్వవిధాన మెంతమట్టుకు మనకువచ్చునో కొంచెము మనమీదను, కొంచెము మనరాజకీయ సంస్థలమీదను సంపూర్ణముగ బ్రిటిషు పార్లమెంటువారిమీద నాధారపడియుండును. మనము మన కాంగ్రెసులీగు సంస్కరణములను ప్రభుత్వమువారికి నివేదించితిమి. ఇతరులును తమకుతోచిన విధమున సంస్కరణములను నివేదించిరి. కాని అతిప్రశస్తమగు సంస్కరణవిధాన మింకను తయారుచేయబడలేదు. ప్రతివారును తమవిధానమే ప్రశస్తమని చెప్పుచున్నారు: మాంటేంగుగారు తమకు సమర్పింపబడిన వివిధవిధానములనుండి యొక విధానము నేర్పఱచియుందురు. వారు ఈ విధానమును బ్రిటిషు మంత్రివర్గమువారి యెదుట బెట్టివారియనుమతిని గొననిది ప్రకటింపరు. ఇప్పటియుద్ధస్థితి మూలమున ఆంగ్లమంత్రి వర్గమువారు కొంతకాలము వఱకు హిందూదేశవిషయమును గూర్చి యోచింపజాలరు. కనుక ప్రస్తుతసమయమున ఓపికతో ఊరకుండుట శ్రేయస్కరము. ప్రస్తుత విషమస్థితి బాగుపడినతోడనే మంత్రివర్గమువారు హిందూదేశ విషయమును యోచింపకపోరు. ప్రభుత్వమువారు తమ విధానమును ప్రకటించునంతవఱకు మనకెంతవఱకు బాధ్యతాయుత పరిపాలనము లభించునో చెప్పజాలను.

కడచిన ఆగష్టు 20 వ తేదీని పార్లమెంటు సభలో హిందూదేశాంగమంత్రి ప్రకటించిన తీరున ప్రతిప్రభుత్వశాఖయందును భారతీయుల ప్రాతినిధ్య మెక్కువగాను తనసంస్కరణములం జేర్పఱుపబడి మన స్వపరిపాలనాసంస్థలు క్రమముగా వృద్ధిపఱుపబడి కాలక్రమమున బాధ్యతాయుత పరిపాలనాసిద్ధికి ప్రయత్నము లొనర్పబడునని విశ్వసింపవచ్చును. బాధ్యతాయుత ప్రభుత్వసిద్ధికి దృఢముగ ప్రయత్నింపవలెను. ఇట్టి రాజతంత్రము కాలక్రమమున గాని లభింపవీలుపడదు. ఎంత కాలములో ఎంతెంత అభివృద్ధినొసగునది మన భరతవర్ష ప్రభుత్వమువారును బ్రిటిషు ప్రభుత్వమువారును నిర్ణయించుదురు. ప్రభుత్వమువారు నిర్ణయించు విధానమును ప్రజలు చర్చించుటకు నవకాశ మొసగబడుననియు తెలియుచున్నది. ప్రభుత్వమువారు అమలునం దుంచబోవు సంస్కరణములు ఆగస్టునందు బ్రిటిషు ప్రభుత్వమువారి ప్రకటనమున కనుగుణ్యముగా నుండునో లేదో మున్ముందు మనమే చూడగలము. బాధ్యతాయుత ప్రభుత్వస్థితికి దృఢమగు విధానముల నవలంబింపవలె ననియు, ఇయ్యబోవు సంస్కరణములను బహిరంగముగా ప్రకటింపవలెననియు కోరుచున్నాము. ప్రభుత్వమువారు ప్రకటించు విధానము మనకు సంతృప్తికరముగ లేకున్నను, మొట్టమొదటి సంస్కరణములు కాంగ్రెసులీగు సంస్కరణములకు తక్కువదైనచో మనముపట్టుదలతో సక్రమవిధమున విజయము గలుగువఱకు ఆందోళన జరపవలెను. దృఢమగు విధానమనగా ఎట్టిదిగో మనము చెప్పలేము. కాంగ్రెసులీగు సంస్కరణప్రణాళియనియే మనభావము. కాంగ్రెసులీగు విధానమునందు మనము కోరినదంతయు లభింపకపోయినను రాష్ట్రీయ, అఖిలభారతశాసనసభలలో ప్రజాప్రతినిధులకు కొన్నిముఖ్యశాఖలందు ప్రభుత్వవర్గమువారిపై కొంత వాస్తవమగు అధికారముండునట్లు చేయుటయే మనము అభిలషించునది. అనధికారసభ్యులకు శాసనసభలలోను స్వపరిపాలనాసంస్థలయందును పలుకుబడియుండునట్లు చేయవలెను. ఇంతకంటె అల్పమగు దాని నొసగుట బ్రిటిషువారికి దగదు... భరతవర్షపుభావిస్థితి హిందు, మహమ్మదీయ, బౌద్ధ, పారశీక, క్రైస్తవుల కందఱికిని చెందినది. ప్రస్తుతము గలిగిన జాతీయత్వము బ్రిటిషు ప్రభుత్వము మూలముననే గలిగినది. పరిపరివిధములగు జాతిమతాదులుగల మనుష్యసంఘము లంతయు భరతవర్షమునకు ఏకజాతిత్వము నొసగుటకు అమెరికా సంయుక్త రాష్ట్రములవలె రాష్ట్రసౌభ్రాతృత్వము వలననే గలుగును. అట్టిది బ్రిటిషు ప్రభుత్వము మూలమున గలిగినది. మనము భారతీయుల మను విశ్వాసము ప్రబలుకొలదిని పరస్పరవిభేదములు సమసిపోయి ఏకజాతీయత్వము సిద్ధించును.

రాజకీయ రంగమున ప్రత్యేకప్రాతినిధ్య విషయము అసందర్భమని మాంటేగుగారును ఇతర ప్రముఖులు ననివను ప్రత్యేక భేదములను బాటించుచు, వ్యక్తిస్వాతంత్ర్యము గల సంఘములను గూర్చి చెప్పునప్పు డావిషయమును గూర్చి యోచింపక తప్పదు: ప్రభుత్వోద్యోగములందును, స్వపరిపాలనాసంస్థలయందును, శాసనసభలయందును ప్రత్యేక ప్రాతినిధ్యము రాజకీయముగ సమర్థితమే కావచ్చును కాని ఏకమతమునకు చెందిన వివిధసంఘములకు ప్రత్యేకప్రాతినిధ్యము నొసగుట మంచిది కాజాలదు. ఏకమతమునకు చెందిన సంఘములందైనను ఏదో యొక సంఘము బలముతో ఇతరసంఘముల స్వత్వముల నణచుటను ప్రతిఘటించుటకు ప్రత్యేక ప్రాతినిధ్యవిధాన మేర్పఱుపబడినది. ఇదియైనను ప్రజలచేతియందే కలదు. ప్రత్యేక ప్రాతినిధ్యమును గోరు జనులు తమ సంఘమువారియందు స్వసంఘ విశ్వాసమును భక్తిని గలిగింపజేసి తమ సంఘములోని వానినే సభ్యునిగా నెన్నుకొనవచ్చును. బ్రాహ్మణ బ్రాహ్మణేతర భేదములతో గూడ ఈరెండు కక్షలకును రాజకీయభావభేదములు గలుగుటయు దురదృష్టకరము. రాజకీయరంగమున పలుజాతులకు భావభేదము లుండవచ్చును గాని ఏకమతమునకు జెందిన సంఘములందు కక్షలను వృద్ధిచేసికొనుట స్వవృద్ధికే భంగకరము.

ప్లేగుభయము లేదు.

వైద్యరత్న పండిత డి. గోపాలాచార్యులవారి

ప్లేగు ప్లేగు (1045)

నివారకౌషధములు.

మా మందులు గడచిన ఇరవది వత్సరములుగ ఇండియా, బర్మా, సిలోన్ దేశములయందును, స్వదేశసంస్థానముల యందును అనేక ప్లేగు రోగులను కాపాడుట లోకవిదితము. మేము తెలుపు విధానముల ననుసరించిన

ప్లేగు పోకదు.

హైమాదిపానకము 6 ఔన్సుల బుడ్డి 1-కి రు 1-0-0	శతధౌతఘృతం 1 ఔన్సు బుడ్డి 1-కి రు 0-12-0
డిటో 3 ,, ,, 0-10-0	డిటో ½ ,, ,, 0-7-0

ప్యాకింగు పోస్టేజి వేఱు. కోరువారికి మాపెద్ద క్యాటలాగు ఉచితముగ పంపబడును.

తంతి విలాసము:— "పండిట్" మదరాస్.

ఆయుర్వేదాశ్రమం, 44, ఆచారప్పన్‌వీధి, జి.టి, మదరాసు.

సంతోషవార్త

ఆంధ్రదేశమున కొసగబడిన, రాష్ట్రీయ కాంగ్రెసు సంఘము, బొంబయిలో జరిగిన అఖిలభారతీయ కాంగ్రెసు సంఘసభ వారిచే, సంరక్షింపబడినదని తెలుపుటకు సంతసింపుచున్నారము.

ఆంధ్రపత్రిక
1918-వ సం॥ మే నెల 6-వ తేది
సోమవారము.

సంధిప్రయత్నములు

శత్రువులకు సంధి జ్వర మపుడపుడు పొంగుచుండును. అవస్కందన మారంభించినకొంతకాలమునకు, శత్రువులు సంధి ప్రయత్నములను వెన్వెంటనే ప్రారంభించెదరు. సంగ్రామచరిత్రయందీ సంఘటన మనేకమారులు గాన్పించినది. రుష్యా యొక్కటి మాత్రమే శత్రువుల ప్రయత్నములకు లొంగినది. రుమేనియా విధిలేక సంధికొడబడినది. కాని ఇంతవరకును శత్రువులు తమ షరతు లిట్టివని నిర్ణయించ లేదు. మిత్రమండలి వారినుండి సంధి షరతుల జెప్పింపవలయు నని మాత్రమే ప్రయత్నము శేయుచున్నారు. జర్మనీకి తోడుగ సంధిని బోధించుటకు, పోపుగా రెపుడును సంసిద్ధులయ్యెదరు. జర్మనీ యుద్దేశములను పరికించిన, సంధి ప్రయత్నము లన్నియు బూటకము లనియు, మిత్రమండలి యుద్ధప్రయత్నములను మందగింపజేయుటయే ముఖ్యోద్దేశ మనియు, సువ్యక్తమగుచున్నది. ఇంతవరకును జర్మనీ గావించిన ప్రయత్నములకు మిత్రమండలి లొంగలేదు. మరియొక మారు జర్మనీ సంధి విజృంభణ మారంభించుచున్నది. ఈ మారయినను, శత్రువుల యత్నములు కొనసాగునని దలంపవీలులేదు. నేటితంత్రీవార్తలు, సంధిప్రకటనము త్వరలో వెలువడునని దెలుపుచున్నవి. సంధిప్రకటనమున కిదియే తగిన సమయము. పశ్చిమరంగమున అవస్కందన మారంభించి, జర్మనీ కొంత ప్రదేశమును సంపాదించెను గాని, కెమ్మెలు గుట్ట దప్ప ప్రాముఖ్యమగు స్థానము నెద్దానిని సంపాదింపలేకపోయెను. ఏమియన్సుపట్టణము నింకను వశపరచికొనలేదు. ఈప్రెసు పట్టణము శత్రుస్వాధీనము కాలేదు. కెలయి, ప్యారిసుపట్టణముల జేరుట కిపుడు సాధ్యపడదని, సంగ్రామపు నడవడికను గమనించిన బోధపడును. ఈ స్వల్పలాభముల బడయుటకయినను జర్మనీ తన ప్రధాన సైన్యముల నసంఖ్యాకములుగ గోల్పోయినది. సైన్యవినాశ మీతీరున విశేషము దినములు భరింపగలదనుట కల్ల. మిత్రమండలికి శత్రుసైన్యము వినాశమగుచున్నదను సంతృప్తి ప్రబలమగుచున్నది. ఫాక్కుసేనాని విశ్వాసపూరితుడయి యున్నాడు. ఫ్రెంచి మంత్రియగు క్లెమెంకూ గారు భావిఫలితములను గూర్చి సంతృప్తహృదయుడయియున్నాడు. మిత్రమండలి మూలబలములు ఉపయోగమునకు సిద్ధముగనున్నవి. ఇందుకు దోడు అమెరికను సైన్యములు విశేష సంఖ్యలతో దిగుమతిగుచున్నవి. ఇట్టి స్థితిలో, [illegible] గావించి మిత్రమండలిని జోకొట్టుటకై యత్నించుటలో నాశ్చర్య మెద్దియును లేదు. ఈ ప్రయత్నములు వారి పూర్వపు నడవడికి కనుగుణ్యముగనే యున్నవి.

పోపుద్వారా సంధిసూచనలు వెలువడు నని వాషింగుటను సందేశము దెలుపుచున్నది. కాని ఏసూచనలయినను, జర్మనీనుండి వెలువడనిది, ఆలోచనార్హములు గావని టైమ్సుపత్రిక నిరూపించుచున్నది. జర్మనీయొక్క ఉద్దేశ మేమయినదియు, రూటరు ప్రతినిధితో రాబర్టు సిసిలు ప్రభువు స్పష్టముగ దెలిపియుండెను. పశ్చిమరంగమున జయించెదమను నాశ శత్రువులకు లేదు. యుద్ధారంభమున ఫ్రాన్సు బెల్జియములు సిద్ధముగ నుండనపుడెంతవరకు ప్రదేశమును జర్మనులు లాగికొనిరో, అంతకన్న నెక్కుడు ప్రదేశమును జయించుట కష్టసాధ్యము. ఈ సత్యము జర్మనులకు గోచరించియే యున్నది. జర్మనుల అవస్కందన మంతయు తాత్కాలికలాభముకొరకును, తన సామర్థ్యముచే ప్రపంచమును దిగ్భ్రమ గొలుపవలయునను నుద్దేశ సాఫల్యము కొరకును జరుపబడుచున్నది. రుష్యా విచ్ఛిన్నముతో శత్రువులకు ఆసియాఖండమునకు మార్గ మేర్పడుచున్నది. ఆమార్గము నెటులయినను వశపరచికొన, జర్మనీ యత్నించుచున్నది. దూరమాలోచించిన, ఆసియా మార్గమువీాదనే జర్మనీ దృష్టి యంతయు ప్రసరించి యున్నటుల గన్పట్టుచున్నది. అందుకనియే జర్మనీ దక్షిణ రుష్యాలోని గ్రామముల నొకదాని వంక వేరొక దానిని స్వాధీనము జేసికొనుచున్నది. బొల్షివిక్కుల బారినుండి తప్పించెద నను మిషతో ఉక్రేను భాగమున జర్మనీ తన పరిపాలనమును ప్రవేశపెట్టుచున్నది. క్రిమియాలో ప్రవేశించి ముఖ్య గ్రామములను స్వాధీనమును జేసికొనుచున్నది. థియొడీసియా శత్రుస్వాధీన మయ్యెననియు, సివాస్టపోలు గూడ వారి వశ మయ్యెననియు, తంత్రీవార్తలు దెలుపుచున్నవి. ఇవి యన్నియు ప్రాచ్యదేశ విజృంభణమునకు ప్రాతిపదికము లని జూపట్టుచున్నవి. అందుచే, పశ్చిమరంగమున తాత్కాలిక విజృంభణము జూపి, వెన్వెంటనే సంధి సూచనల వెలిబరుప జర్మనీ యత్నించుచున్నది. ఇటలీతో మరియొకమారు సంధిప్రయత్నము లారంభమయినవి. అట్టి ప్రయత్నములే ఇంగ్లండు, ఫ్రాన్సుదేశీయుల పట్ల గూడ గావింపబడు ననుట నిశ్చయము. ఇంగ్లండు, ఫ్రాన్సుదేశములు సంగ్రామ విజయమునకై ప్రబలప్రయత్నములు గావించుచున్నవి. ఈ తరుణమున, సంధిసూచనల నారంభించి, ఆంగ్లదేశీయుల విజయప్రయత్నములను కొనసాగకుండ జేయుటయే, జర్మనీయుద్దేశమని సెసిలుప్రభువు దెలిపియుండెను. ఏ కారణముచే నైనను, జర్మనీదేశము సంధి కొడబడు నను విశ్వాసముతో, ఆంగ్లదేశము సంధివిషయములతో కాలము గడుపునేని, పశ్చిమరంగపు పోరు నటులనేయుంచి, ప్రాచ్యదేశములపై విజృంభించుటకు జర్మనీ ప్రారంభించును.

జర్మనీ సంధిప్రయత్నములు మొదలిడినవి. జర్మనీ పక్షపాతు లగు తటస్థ దేశీయులు గొందరాంగ్లదేశమునకును, నితర మిత్రమండలి దేశములకును వెడలి రనియు, మిత్రమండలివారు సంధి కొడబడుటకు తలలూపిరేని, జర్మనీ మితమగు షరతులతో సంధి జేసికొనునని బోధించుచున్నారనియు, టైమ్సుపత్రిక దెలుపుచున్నది. బారను కుహాల్ మెనుగారి స్నేహితు లొకరాంగ్లదేశమున కేతెంచిరని డెయిలీ క్రానికలుపత్రిక ప్రా[illegible] లను గూడ, తమ వలలో బడవైచి కొనవలె నని, జర్మనులు ప్రయత్నించెద రేని, వీరి ప్రయత్నములు విఫలము గాంచక దప్పవు. డెయిలీ ఎక్సుప్రెసు పత్రిక యింకొక కథ దెలుపుచున్నది. హాలెండుదేశీయు లొకరాంగ్లదేశమున ప్రవేశించి సంధిసూచనల ననేకమంది యుద్యోగులకు దెలియబరచిరట. ఇవన్నియు జూడ జర్మనీ సంధికొరకు అద్భుత ప్రయత్నములు గావించుచున్నదని తేటపడుచున్నది. ఈ తరుణమున మిత్రమండలి సంధికే మాత్ర మొడబడినను, ప్రతిజ్ఞాభంగ మగును. స్వాతంత్ర్య ప్రతిష్ఠాపనము కొరకై ఆంగ్లదేశము సంగ్రామమున దిగినది. స్వాతంత్ర్యము కోల్పోయిన బెల్జియము, సర్వియా, మాంటినీగ్రో, మొదలగు స్వల్పరాష్ట్రములను జర్మనీ వశమునుండి మిత్రమండలి యింకను తప్పింపలేదు. ఫ్రాన్సులో కొంతభాగము జర్మనీవారివశ మందున్నది. రుష్యాయందంతటను జర్మనీవారి పలుకుబడి చెల్లుచున్నది. ఇటలీలో ఫలవంతమగు భాగము శత్రుస్వాధీనమందున్నది. ఇట్టి తరుణమున, మిత్రమండలి శత్రువులతో సంధి కియ్యకొనుట ఆత్మద్రోహ మగును. న్యాయధర్మముల విడనాడినటు లగును. జర్మనీ తన దుష్కార్యములకు పశ్చాత్తప్తహృదయము నెపుడయినను జూపుచున్నదా? అట్టి సూచన యైనను గాన్పించదు. రుష్యాబలహీనత నవకాశము జేసికొని, జర్మను పరిపాలన మాదేశమందంతటను నెలకొల్పబడెను. ఉక్రేనియా జర్మనీ శాసన మయ్యెను. ఫిన్లెండునందు, జర్మను నిరంకుశము విజృంభించినది. ఎటులయినను రుష్యామార్గమున హిందూదేశమును జేరుటకు జర్మనులు ప్రయత్నించుచున్న యీ సమయమున, జర్మనులతో సంధి జరుగునేని, మరికొంతకాలమునకు జర్మనుల పలుకుబడి ప్రపంచమందంతటను వ్యాపించుట నిశ్చయము. అట్టి యనాంతరము రాకుండ కాపాడికొనుట యవసరము. ఇంకను అంత్యవిజయమును సంపాదించుటకు చాల కాలము బట్టు ననుట నిశ్చయమే. కాని ప్రపంచ క్షేమము కొరకై అవసరములగు త్యాగముల గావింపక తప్పదు. జర్మనులు జలాంతర్గాములనే, సంగ్రామ నౌకలుగ నిర్మించుచున్నారనియు, నూతనాపాయము నెదుర్కొనుటకు ఆంగ్లేయులు ప్రబల ప్రయత్నముల గావించుచున్నారనియు, తంత్రీవార్తలు దెలుపుచున్నవి. ఇట్టి స్థితిలో జర్మనులకు పశ్చాత్తాపము గలిగినదని తలచుట ప్రమాదకరము. సంధికొరకై వారిచే గావింపబడు ప్రయత్నము లన్నియు, మిత్రమండలి వారిని మోసపుచ్చి, వారిని మరపించుటకే, ఉద్దేశింప బడినవని, గ్రహించు టవసరము. మిత్రమండలిదేశము లపుడే, జర్మనీయుద్దేశమును బాగుగ గ్రహించినవి. ఆంగ్లేయులు గాని, ఫ్రెంచి వారలు గాని, అమెరికనులు గాని సంధి సూచనల జర్పించుటతో కాలము గడపెదరని దలంప వీలులేదు. తమ గమ్యస్థాన మెద్దియో వీరికి దెలియనే దెలియును. స్వాతంత్ర్యధ్వజస్థాపనము గావింపనిది, సంగ్రామమును జాలింపరనుట నిశ్చయము. స్వాతంత్ర్యధ్వజమును యూరపుఖండమున స్వాతంత్ర్యము గోల్పోయిన బెల్జియము మొదలగు రాష్ట్రములందే గాక, ఇండియా, ఈజిప్టు, ఐర్లెండు దేశములందు గూడ సంగ్రామము ముగియక మునుపే స్థాపించిన గాని, సంగ్రామోద్దేశము [illegible]

Affairs in Ukraine.

Germans Take Drastic Action.

LONDON, May 5.

A German communique affords interesting sidelight on affairs in Ukraine. It alleges that there is a strong anti-German agitation at Kieff, supported by members of the Government and resulting 'inter alia' in the distortion of the German decree with regard to spring sowing, which has produced excitement in the country and in the arrest of the Manager of the Russian Bank for Foreign Trade. The communique alleges that the Ukranian Government connived at the Manager's arrest. Hence Field Marshal Von Eichhorn has been obliged to take drastic action, including the establishment of military tribunals and severe penalties for the disturbers of peace and the arrest of the Ukranian War Minister, the wife of the Minister of Interior, the Commander of the Town Militia, and others.

New Government Established.

LONDON, May 5.

AMSTERDAM.—A telegram from Berlin states that Peasant Deputies overthrew the old Ukranian Rada Government, and the new Government immediately adhered to the Brest-Litovsk Peace Treaty.

Fighting at Kieff.

LONDON, May 5.

AMSTERDAM.—Fighting occurred at Kieff on the occasion of the overthrowing of the Ukrainian Government.

Russia and Finland.

Great Events Expected.

LONDON, May 5.

STOCKHOLM.—The "Aftonbladet" states that the Russians have massed considerable troops on the Finnish borders and great events are expected.

General Korniloff Living.

LONDON, May 5.

AMSTERDAM.—The German papers contradict the report that General Korniloff has died of wounds and say that he is marching on Orenburg not with the object of the restoration of monarchy but to convoke Parliament.

General

Sweden's Food Shortage.

Shipping in Return for Food.

LONDON, May 5.

The Swedish Finance Minister stated that Sweden would receive a quarter million tons of corn and three hundred thousand tons of food stuffs and a quantity of other vital necessities in exchange for hiring four hundred thousand tons of shipping lying in foreign ports to the 'Entente'. The Minister declared that the Government was doing everything possible on behalf of Swedes who are literally fighting against starvation.

Allied Ship Torpedoed.

Within Spanish Water.

LONDON, May 5.

Another instance of German disregard for Neutral Territorial waters is the case of the French steamer "Province" which was torpedoed from land side while 2600 yards from the Spanish coast. The "Province" grounded upon reaching Palamos harbour.

Serious Food Situation in Constantinople.

LONDON, May 5.

ATHENS—Advices from constantinople depict the food situation there as worse than ever. Prices are exorbitant.

Allied Trade Arrangements with Switzerland.

LONDON, May 5.

BERNE.—A new economic arrangement has been concluded between Switzerland and the representatives of the Allies, by which the former undertakes to supply the Allied Governments with certain quantities of wood for a period of eight months, the Allies making important concessions with regard to supply of food to Switzerland.

Indian Telegrams.

FROM OUR OWN CORRESPONDENTS)

:o:

(BY WIRE.)

United Provinces

War Conferences.

United Provinces.

LUCKNOW, May 5.

At a public meeting of representatives of the United Provinces at Government House to-day to give effect to the resolutions of the Delhi Conference Sir Harcourt Butler said that Indians, Americans and Europeans were one in purposes and hope. A propaganda must be organised on a big scale. He called on all Government pensioners, honorary magistrates and title holders to take an active part in what was their bounden duty. He appealed also to those, who in ordinary times were critical towards the Government, to sink all differences, to join actively. He also appealed to the younger generation on whose enthusiasm and loyalty he placed no limits. "We are Hindustan," said his Honour. We are the very core and centre of India. All that is greatest and most national in their lives and hopes and faith is centered in Hindustan. Every month makes it clearer that the world's ideas are changing, that the former things are passing away. Every month makes it clearer that victory is for the Allies. It is ours to aid in every way we can those brave and noblemen who by sacrifices never before dreamed of and by unequalled valour are bringing that victory steadily and surely nearer. It is ours to see that our fair name is fairer at the end of the war.

